# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 184 గురువారం 31 ఆగస్ట్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# జీ 20 సదస్సుకు సిద్ధమవుతున్న ఢిల్లీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 30**




ఢిల్లీలో సెప్టెంబర్ 9-10 వ తేదీల్లో జీ 20 సదస్సు జరగనుంది. మోదీ సర్కార్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ సదస్సుని పకడ్బందీగా నిర్వహించేందుకు ప్లాన్ చేసుకుంది. పలు దేశాల అధినేతలతో పాటు అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. అందుకే...భద్రతను కట్టుదిట్టం చేశారు. మూడు రోజుల పాటు ఢిల్లీలో లాక్‌డౌన్ విధించనున్నారు. ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపం కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుందీ ఈ సమ్మిట్. ఈ రెండు, మూడు రోజుల పాటు ఎలాంటి ట్రాఫిక్ సమస్య కలగకుండా పూర్తిగా లాక్‌డౌన్ పెట్టారు. అంతే కాదు. పోలీసులు పలు చోట్ల తనిఖీలు చేపడుతున్నారు. ఆ రెండు రోజుల పాటు వ్యాపారాలూ బంద్ చేయాల్సిందేనని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సమావేశానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్ హాజరు కానున్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కీ భారత్ ఆహ్వానం పంపినప్పటికీ ఆయన రావడం లేదని తెలుస్తోంది. ఢిల్లీ, ఎన్సీఆర్ ప్రాంతాల్లోని హోటల్స్‌లో రూమ్స్ బుకింగ్స్‌తో బిజీగా ఉన్నాయి. ఐటీసీ మౌర్య, తాజ్ ప్యాలెస్, ది ఇంపీరియల్ సహా పలు ఫైవ్ స్టార్ హోటళ్లలోని రూమ్స్ బుకింగ్స్ పూర్తయ్యాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఐటీసీ మౌర్య హోటల్‌లో స్టే చేయనున్నారు. జీ 20 వెన్యూ వద్ద 50 ఆంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచనున్నారు. మెడికల్ స్టాఫ్ కూడా అందుబాటులో ఉంటుంది. హోటల్స్, ఎయిర్‌పోర్ట్ సిబ్బంది ఎప్పటికప్పుడు కమ్యూనికేట్ అవ్వాలని కేంద్రం ఆదేశించింది. మెడికల్ ఎమర్జెన్సీ పరిస్థితి

02

# అమరావతి భూములపై సీఐడీ కేసు..

## తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

**హైదరాబాద్, ఆగస్టు 30**



అమరావతి అసైన్డ్ భూముల వ్యవహారంలో సీఐడీ కేసులపై తీర్పు రిజర్వ్ చేసింది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.. అసైన్డ్ భూముల్లో అవకతవకలకు పాల్పడ్డారని చంద్రబాబు, మాజీ మంత్రి నారాయణపై సీఐడీ కేసులు నమోదు చేసిన విషయం విదితమే కాగా.. సీఐడీ కేసులపై గతంలోనే స్టే ఇచ్చింది ఏపీ హైకోర్టు.. తుది విచారణలో భాగంగా ఇరు వర్గాల వాదనలు విన్న ఏపీ హైకోర్టు.. ఈ రోజు తీర్పు రిజర్వ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది..కాగా, అమరావతి అసైన్డ్ భూముల కొనుగోళ్లపై చంద్రబాబు, నారాయణపై నమోదైన సీఐడీ కేసులపై ఏపీ హైకోర్టులో తుది విచారణ సందర్భంగా గతంలో కీలక వాదనలు జరిగాయి.. కేవలం అమరావతిలో ఎస్సీల దగ్గర ఉన్న భూములను తక్కువకు బినామీలతో నారాయణ కొనుగోలు చేయించారని సీఐడీ పేర్కొంది. వీటికి రక్షణ కల్పించేందుకు కేబినెట్ ఆమోదం లేకుండా జీవో 41 తీసుకువచ్చారని కోర్టులో వాదనలు వినిపించింది. ఎస్సీల నుంచి భూములు బినామీలు కొని వారే హక్కుదారుగా చూపించాలనే కుట్రతో జీవో 41 తీసుకొచ్చారని సీఐడీ తెలిపింది. అసైన్డ్ భూముల విషయంలో బాధితులు ఎస్సీలు అని, వారి స్టేట్‌మెంట్‌ను సీల్డ్ కవర్‌లో కోర్టుకు అందజేసింది. ఈ కేసులో బినామీల ద్వారా కొనుగోలు చేసిన అసైన్డ్ భూముల విలువ అప్పట్లో 18 కోట్లు ఉంటే ఇప్పుడు అది 600 కోట్ల రూపాయలుగా ఉందని సీఐడీ.. గతంలోనే కోర్టు దృష్టికి తీసుకెళ్లిన

02

# సెప్టెంబర్ మూడో వారంలో ఏపీ అసెంబ్లీ సమావేశాలు




**విజయవాడ, ఆగస్టు 30**


ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. వచ్చే నెల మూడోవారంలో అసెంబ్లీని సమావేశాలు నిర్వహించాలని అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. వినాయకచవిత తర్వాత.. అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ సమావేశాలను 10 రోజుల నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని భావిస్తోంది అధికార పార్టీ. మరోవైపు, వ్యూహ ప్రతివ్యూహాలతో సిద్ధమవుతున్నాయి ప్రతిపక్షాలు. సెప్టెంబరు రెండోవారంలో సమావేశాలను నిర్వహించాలని ముందుగా భావించారు. కానీ సీఎం జగన్ మొదటి వారంలో లండన్ పర్యటనకు వెళ్తున్నారు. పూర్తి వివరాలుతెలంగాణలో ఎన్నికల వేడి పెరుగుతోంది. రాజకీయ నాయకులు తమకు ప్రాధాన్యం లభించే పార్టీల్లోకి మారిపోతున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కీలకమైన నేత సీతా దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఇటీవలి వరకూ వారు టీడీపీలో ఉన్నారు. టీడీపీకి రాజీనామా చేసిన తర్వాత దయాకర్ రెడ్డి అనారోగ్యానికి గురయ్యారు. ఇటీవల చనిపోయారు. మక్తల్ , దేవరకద్ర నియోజకవర్గాల నుంచి దయాకర్ రెడ్డి, ఆయన భార్య సీతా దయాకర్ రెడ్డి ఒకే సారి ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ ఉద్యమం సమయంలోనూ టీడీపీలోనే ఉన్నారు. రాష్ట్ర అవిర్భావం తర్వాత కూడా కొనసాగినప్పటికీ ఇటీవల రాజకీయ భవిష్యత్ కోసం పార్టీ మారాలనుకున్నారు. పూర్తి వివరాలుజీపీఎస్‌పై కసరత్తు చేస్తున్న ఏపీ సర్కార్.. త్వరలోనే ఆర్డినెన్స్ తీసుకు

02

# ఐసీసీ అరెస్ట్ వారెంట్ జారీ చేసిన తర్వాత పుతిన్ మొదటి విదేశీ పర్యటన


## అరెస్ట్ చేస్తారా అని సర్వత్రా ఉత్కంఠ

**న్యూ డిల్లీ ఆగష్టు 30**



;అరెస్ట్ భయంతో గత కొన్ని రోజులుగా దేశ సరిహద్దులు దాటని రష్యా అధ్యక్షుడు పుతిన్ మొదటిసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఈ ఏడాది అక్టోబర్‌లో చైనా లో పుతిన్‌అడుగుపెట్టనున్నట్లు సమాచారం. ఈ ఏడాది చివర్లో బీజింగ్‌లో జరిగే బెల్ట్ అండ్ రోడ్ సదస్సు కు ఆయన హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సదస్సుకు హాజరుకావాలన్న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆహ్వానాన్ని పుతిన్ అంగీకరించినట్లు బ్లూమ్‌బర్గ్ తన నివేదికలో

02



# హై సెక్యూరిటీ నడుమ ప్రిగోజిన్ అంత్యక్రియలు

**మాస్కో ,ఆగస్టు 30**

రష్యాపై ఇటీవల తిరుగుబాటు చేసిన కిరాయి సైన్యం వాగ్నర్ గ్రూప్ అధినేత యెవ్‌గనీ ప్రిగోజిన్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. పొర్ఖొవ్ స్కయా శ్మశానవాటిక లో హై సెక్యూరిటీ నడుమ ప్రిగోజిన్ అంత్యక్రియలను మంగళవారం నిర్వహించినట్లు రష్యా మీడియా తెలిపింది. అయితే, ఒకప్పటి తన అంతరంగికుడి అంతిమ సంస్కారాలకు అధ్యక్షుడు పుతిన్ హాజరుకాలేదు. ప్రిగోజిన్ అంత్యక్రియలకు హాజరయ్యే ఉద్దేశం పుతిన్ కు లేదని క్రెమ్లిన్ వర్గాలు స్పష్టం చేశాయి.ఇటీవలే జరిగిన విమాన ప్రమాదంలో ప్రిగోజిన్ మృతి చెందిన విషయం తెలిసిందే. మాస్కో నుంచి సెయింట్ పీట్స్‌బర్గ్‌కు ప్రైవేటు విమానంలో వెళ్తుండగా.. మాస్కో ఉత్తర ప్రాంతంలోని ట్వెర్ రీజియన్‌లో కూలిపోయింది. ఈ ప్రమాదంలో ప్రిగోజిన్ సహా మొత్తం 10 మంది మరణించారు. ప్రమాదానికి కచ్చితమైన కారణాలు తెలియలేదు. కానీ, వాగ్నర్ చీఫ్ మరణం వెనుక రష్యా

# విక్రమ్ ల్యాండర్ ఫొటోని షేర్ చేసిన ప్రజ్ఞాన్ రోవర్

**బెంగళూరు, ఆగస్టు 30**



చంద్రయాన్ 3 కి సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఇచ్చింది ఇస్రో. చంద్రుడి సౌత్‌పోల్‌పై ల్యాండ్ అయ్యి అక్కడి నుంచి డేటాని పంపిస్తున్న ప్రజ్ఞాన్ రోవర్ ల్యాండర్ విక్రమ్‌ని ఫొటో తీసి పంపింది. నావిగేషన్ కెమెరాతో ఈ ఫొటో క్లిక్ చేసింది. చంద్రుడిపై ల్యాండ్ అయిన తరవాత ప్రజ్ఞాన్ రోవర్ తీసిన తొలి ఫొటో ఇదే. ఇప్పటి వరకూ అక్కడి నుంచి వచ్చిన ఫొటోలు, వీడియోలు అన్నీ ల్యాండర్ విక్రమ్ తీసినవే. ఇదే విషయాన్ని ఇస్రో

02

# రైల్వే కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**రైల్వే జోన్ సాధన సమితి అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి**

**గుంతకల్( ప్రజా తపన) ఆగస్టు 30**



గుంతకల్ రైల్వే డివిజన్ పరిధిలో పలు సమస్యలపై మాజ్దూర్ యూనియన్ జోనర్ కార్యదర్శి శంకర్ రావు దృష్టికి గుంతకల్ రైల్వేజోన్ సాధన సమితి అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి తీసుకెళ్లారు.స్థానిక డి ఆర్ ఎం కార్యాలయంలో శంకర్ రావుని కలసి విన్నవించారు.

ఎన్నో ఏళ్లుగా రాయలసీమ అత్యంత వెనుకబడిన ప్రాంతం అని రైల్వే ఆధారిత పరిశ్రమలు వచ్చేలా కృషి చేయాలన్నారు అదేవిధంగా .కర్నూల్ పట్టణం లో ఇదివరకు కేటాయించిన వ్యాగన్ ఫ్యాక్టరీ కి నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టాలన్నారు.అలానే గుత్తి రైల్వే జంక్షన్ లో పలు రైల్లు ఆపకుండా అన్ని ఎక్స్ప్రెస్,సూపర్ పాస్ట్ రైళ్లుఆపకుండా వెళ్లడం వలన ఎంతోమంది ప్రయాణికులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, తమ యొక్క విధులకు వెళ్లే ప్రయాణికులు, ఉద్యోగులు సమయపాలనల తో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఆగేలా మీ వంతు సహకారం అందించమని కోరాడు.

ఈ కార్యక్రమంలో రైల్వేజోన్ సాధన సమితి నాయకులు పవన్ కుమార్, జ్ఞానేశ్వర్ రెడ్డి ,కోటేశ్వరరావు, గురు శంకరు, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి కోసం 173 కోట్ల ప్రాజెక్టు ఏర్పాటు చేసిన నారా చంద్రబాబు నాయుడు.

**నీటి ప్రాజెక్టుని గాలికి వదిలేసిన ప్రజాప్రతినిధులు అధికారులు.**

**త్రాగు నీటి ప్రాజెక్టు పూర్తి కానందునే గుత్తిలో నీటి సమస్య.**

**కాంట్రాక్టర్ల ఆదాయం కోసం ట్యాంకర్ల ద్వారా 20 రోజులకు ఒక్కసారి గుత్తి ప్రజలకు నీటి సరఫరా**

**రాజధాని, టిడ్కో ఇల్లు , నీటి ప్రాజెక్టు... బాబు కి పేరు వస్తుందని నిలిపివేశారు.**

**నిధుల మళ్లింపుకు సహకరించిన అధికారులపై చర్యలు తప్పవు**

**గుత్తి ( ప్రజా తపన ఆగష్టు )30**



పట్టణంలో పలు కాలనీలలో ప్రజలు త్రాగు నీటి సమస్యల తో ఆందోళన చెందుతున్నారని . కనీసం నెలకు ఒకసారి లేదా రెండు వారాలకు ఒకసారి తాగునీరు రావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

తెలుగుదేశం పార్టీ హయాంలో త్రాగు నీటి కోసం 173 కోట్ల రూపాయల ప్రాజెక్టును ఏర్పాటు చేశారు. ప్రభుత్వం చేపట్టి న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగు సంవత్సరాలు అవుతున్నా త్రాగు నీటి ప్రాజెక్టు పూర్తి చేయలేదని గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి పేర్కొన్నారు.

గుత్తి పట్టణం గుత్తఅనంతపురం రోడ్డు నందు తెలుగుదేశం పార్టీ హయాంలో త్రాగు నీటి కోసం 173 కోట్ల ఏర్పాటు చేసిన ప్రాజెక్టును బుధవారం పెరుమాళ్ళ జీవానంద రెడ్డి సందర్శించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గుత్తి ప్రజల కు త్రాగునీటి సమస్య ఉండకూడదని ముందు చూపుతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తెదేపా హాయంలో పెనుక చర్ల డ్యామ్ నుండి గుత్తి పట్టణం వరకు నీటి కోసం 173 కోట్ల రూపాయలు ఏర్పాటు చేసి ప్రాజెక్టు ప్రారంభించారు. వైసీపీ ప్రభుత్వము ఏర్పడినప్పటి నుండి త్రాగు నీటి ప్రాజెక్టును ఇంతవరకు పూర్తి చేయలేదన్నారు. త్రాగు నీటి ప్రాజెక్టు పూర్తికానందునే గుత్తి పట్టణంలో నీటి సమస్య ఎక్కువైందన్నారు. గుత్తి ప్రజలు చేసిన పాపమేమని ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి త్రాగునీటి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదన్నారు. గుత్తి పట్టణ ప్రజలకు ట్యాంకర్ల ద్వారా 20 రోజులకు ఒక్కసారి నీటిని సరఫరా చేయడం వల్ల ఆ నీటిలో పురుగులు పడిన నీరునే వాడుకుంటున్నారన్నారు. కాంట్రాక్టర్ల ఆదాయం కోసం ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారన్నారు. 151 శాసనసభ్యులు గా ఎన్నుకున్నందుకు 173 కోట్ల నీటి ప్రాజెక్టును నీరు కార్చారన్నారు. ప్రాజెక్టుల నిధులు మళ్లింపు కరువు పని నిధుల మళ్లింపు గ్రామపంచాయతీ నిధుల మళ్లింపు ఒక సీఎం జగన్ రెడ్డి కే దక్కిందన్నారు, ఉన్న రాజధాని, కట్టలేదు, కట్టిన టీడ్కో ఇళ్లను పేదలకు పంచిపెట్టలేదు ఇక్కడ త్రాగునీటి ప్రాజెక్టును పూర్తి చేయలేదు కేవలం నారా చంద్రబాబునాయుడు కి మంచి పేరు వస్తుందని రాజధాని టీడ్కో ఇల్లు నీటి ప్రాజెక్టు గాలికి వదిలేసారన్నారు. ప్రజా ప్రతినిధుల మాటలు విని నిధుల మళ్లింపుకు సహకరించిన అధికారులపై చర్యలు తప్పవన్నారు. త్రాగునీటి సమస్య ఉందని మునిసిపల్ అధికారులను గుత్తి ప్రజలు అడిగితే ప్రొటెక్షన్ పేరుతో పోలీసులను ఆశ్రయించ డమేంటన్నారు. నా ప్రజల కోసం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పిజెఆర్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తూనికలు,కొలతల, శాఖ అధికారులు వేయింగ్ మిషన్లు, రెన్యువల్, పరిశీలన..

**గుత్తి ( ప్రజా తపన )ఆగష్టు 30**



మున్సిపాలిటీ పరిధిలో గుత్తి ఆర్ఎస్ సమీపంలో ఉన్న మార్కెట్ యార్డ్ ఆవరణంలో బుధవారం తూనికలు, కొలతల శాఖ అధికారులు వేయింగ్ మిషన్, కాటాలను పరిశీలించి సీల్డ్ వేశారు. అనంతరంగుత్తి, పామిడి, పెద్దవడుగూరు మండలాలకు చెందిన వ్యాపారులు, రేషన్ షాప్ డీలర్లు, ఇంటింటి రేషన్ బియ్యం పంపిణీ వాహనదారుల కాటాలను తనిఖీ చేసి, రెన్యువల్ చేశారు. ఈ కార్యక్రమంలో తునికలు కొలతల శాఖ ఇన్స్పెక్టర్ శంకర్ మాట్లాడుతూ ప్రతి వ్యాపారస్తుడు బరువు ద్వారా విక్రయించే వ్యాపారి తప్పకుండా ఏడాదికి ఒకసారి రెన్యువల్ చేసుకోవాలని ఆయన తెలియజేశారు లేనియెడల, అపరాధ రుసుమును చెల్లించి తమ తమ కాటాలను, వేయింగ్ మిషన్ లను రెన్యువల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్లు, ఎండియూ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సు కోసం శ్రమించిన నేత పరిటాల రవి....

**పరిటాల రవి జయంతి వేడుకలలో టిడిపి సీనియర్ నేత పి జే ఆర్...**

**గుత్తి ( ప్రజా తపన )ఆగష్టు 30:**



ప్రజల సమస్యలపైప్రజల కోసం శ్రమించిన వ్యక్తి తెలుగుదేశం పార్టీ మాజీ కార్మిక శాఖ మంత్రి పరిటాల రవి అని గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పి జె ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి పేర్కొన్నారు. గుత్తి పట్టణం ప్రభుత్వ ఆస్పటల్ నందు పరిటాల రవి 66వ జయంతి సందర్భంగా యాచకులకు రోగులకు వారి సహాయకులకు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జీవానంద రెడ్డి చేతుల మీదుగా అన్న సేవా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జీవానంద రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజా శ్రేయస్సు కోసం ప్రజల సమస్యలపై పోరాడి ప్రజలకు సహాయ సహకారాలు అందించిన వ్యక్తి తెలుగుదేశం పార్టీ మాజీ కార్మిక శాఖ మంత్రి కీర్తిశేషులు పరిటాల రవి అన్నారు. పరిటాల జయంతి వేడుకలలో భాగంగా గుత్తి పట్టణం ప్రభుత్వ ఆస్పటల్ నందు యాచుకులకు రోగులకు వారి సహాయకులకు అన్న సేవా కార్యక్రమం నిర్వహించామన్నారు. పరిటాల రవి ఈ పేరు రాష్ట్రంలో తెలియని వారు ఉండరన్నారు. ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ప్రజల కోసం నిరంతరం ప్రజలలో మమేకమై ప్రజా అభివృద్ధికి తోడ్పాటు అందించారన్నారు. పరిటాల రవి బాటలోనే పరిటాల శ్రీరామ్ ముందుకు కొనసాగుతున్నారన్నారు. పరిటాల రవి మనలో లేకపోయినప్పటికీ ఆయన జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలుస్తాయి అన్నారు. తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ నాయుడు పరిటాల శ్రీరామ్ చేతులు మీదుగా కేక్ కట్ చేసి పరిటాల రవికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ నాయుడు కరిడికొండ సూరి, తెలుగు యువత మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు, జైపాల్ రెడ్డి నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి హనుమంత రెడ్డి శ్రీరాములు చాంద్ బాషా సుంక రెడ్డి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో మన దేవాలయం మన హక్కు కార్యక్రమం

**.గుత్తి ( ప్రజా తపన)ఆగష్టు 30**




భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు సూచనల మేరకు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బలక నారాయణ రెడ్డి అధ్యక్షతన గుత్తిలో మన దేవాలయము -మన హక్కు కార్యక్రమం బుధవారం కరిడికొండ గ్రామం సమీపంలో ఉన్న కరిడికొండ బాట సుంకులమ్మ దేవాలయం ప్రాంగణంలో వచ్చిన భక్తులతో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్త మండలి నందు నియమించబడిన అన్య మతస్తులను మరియు మధ్య కుంభకోణం లో నిందితులను అందులో నియమించడాన్ని తెలియజేస్తూ నిరసనగా సంతకాలు చేయించడమైనది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నారాయణరెడ్డి స్టేట్ కౌన్సిల్ సభ్యులు డి బి రంగరాజు ఓ బి సి జిల్లా కార్యదర్శి జే ఎం మాణిక్యం ఓబిసి జిల్లా కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు మండల ప్రధాన కార్యదర్శి నాగేపల్లి లక్ష్మయ్య హిందూ భావముగల కార్యకర్త వడ్డే జయరాజ్,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# జీ 20 సదస్సుకు సిద్ధమవుతున్న ఢిల్లీ

(మొదటిపేజీ తరువాయి)

తలెత్తితే వెంటనే చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేయాలని తేల్చి చెప్పింది. రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్ వద్ద ఇందుకు సంబంధించిన పూర్తి ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీంతో పాటు ఏయిమ్స్ వద్ద కూడా ఏర్పాట్లు చేశారు. లేబర్ కమిషనర్ ఆఫీస్‌తో పాటు ఢిల్లీ ప్రభుత్వం ఢిల్లీలోని వ్యాపారులందరికీ నోటీసులు పంపింది. జీ20 సదస్సు జరిగే తేదీల్లో దుకాణాలు మూసి వేయాలని స్పష్టం చేసింది. ఉద్యోగులకు పెయిడ్ హాలీడే ఇవ్వాలని పలు కంపెనీలను ఆదేశించింది. భద్రతా ఏర్పాట్లపై ఇప్పటికే దశల వారీగా సమావేశాలు నిర్వహించారు. ఈ మొత్తం ఏర్పాట్లకూ ఢిల్లీ పోలీసులే బాధ్యత వహిస్తున్నారు. సీఆర్పీఎఫ్కి చెందిన 50 టీమ్స్‌కి చెందిన 1000 మంది సిబ్బందితో భద్రత ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు 300 బులెట్ ప్రూఫ్ వాహనాలు సిద్ధం చేశారు. ఈ మూడు రోజుల పాటు ఢిల్లీలోని స్కూల్స్, కాలేజీలు మూతపడనున్నాయి. పార్కులలో జీ 20 థీమ్ఢిల్లీలో జీ 20 సదస్సు జీ 20 సదస్సుకి ఢిల్లీలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. పోలీసులతో పాటు సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో భద్రత కట్టుదిట్టం చేశారు. ఈ క్రమంలోనే సౌత్ ఢిల్లీలోని మున్సిపల్ పార్క్‌లో అతి పెద్ద థీమ్ లోగోతో పాటు జీ20లోని సభ్య దేశాల జాతీయ పతాకాలనూ ఏర్పాటు చేశారు. వీటికోసం ప్రత్యేకంగా 20 స్తంభాలు అరేంజ్ చేశారు. గ్రేటర్ కైలాశ్‌లో ఉన్న ఈ ప్రాంతంలోని పార్క్‌ని ఇలా అలంకరించారు. సదస్సుకి వచ్చే అతిథులు తమ ఆతిథ్యాన్ని ఎప్పటికీ గుర్తుండిపోయేలా చూడడమే తమ ఉద్దేశమని స్థానిక ఎమ్మెల్యే సౌరభ్ భరద్వాజ్ వెల్లడించారు. సెప్టెంబర్ 9-10వ తేదీల్లో జీ20 సదస్సు జరగనుంది. ఢిల్లీలోని రోడ్లన్నీ అలంకరించారు. ఎక్కడా చెత్త కనబడకుండా క్లీన్ చేశారు. గోడలపై కొత్త పెయింట్స్ వేశారు. ఈ క్రమంలోనే పార్క్‌ని జీ 20 థీమ్‌తో అలంకరించారు. ప్రస్తుతం స్థానికులు ఈ పార్క్‌ని జీ 20 పార్క్‌గా పిలుస్తున్నారు."20 స్తంభాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశాం. కాంక్రీట్ మిక్స్‌తో పాటు వుడెన్ టెక్స్చర్‌తో వీటిని తయారు చేశాం. ప్రతి పిల్లర్‌పైనా జీ 20 దేశాల్లోని ప్రతి ఒక్క దేశానికీ ఓ జెండా అమర్చాం. ఇద్దరు ఆర్టిస్ట్‌లతో పాటు పది మంది కూలీలు ఇందుకోసం శ్రమించారు. ఈ పార్క్ చరిత్రలో నిలిచిపోవాలనే ఉద్దేశంతోనే ఇలా ప్రత్యేక ఏర్పాట్లు చేశాం."అయితే...ఇదంతా మున్సిపల్ కార్పొరేషన్ ఫండ్స్ నుంచే ఖర్చు పెట్టారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై అధికారులు క్లారిటీ ఇచ్చారు. ఆ నిధులనే వినియోగించినప్పటికీ పెద్దగా ఖర్చు చేయలేదని స్పష్టం చేశారు. జీ 20 థీమ్ లోగో వెనకాల వరల్డ్ మ్యాప్ గీశారు. ఇక్కడికి వచ్చి వెళ్లే అతిథులు ఎప్పుడూ తమ ఆతిథ్యాన్ని మర్చిపోకూడదని, అందుకే ఇంతగా శ్రద్ధ పెడుతున్నామని వెల్లడించారు ఎమ్మెల్యే సౌరభ్ భరద్వాజ్. ఢిల్లీలోని పలు చారిత్రక కట్టడాలకూ పెయింట్స్ వేసి అందంగా తీర్చి దిద్దనున్నారు.

# అమరావతి భూములపై సీఐడీ కేసు..

(మొదటిపేజీ తరువాయి)

విషయం విదితమే.మరోవైపు.. చంద్రబాబు అండగా ఉన్నారనే మంత్రిగా నారాయణ ఈ బినామీ లావాదేవీలు నిర్వహించారని కూడా గతంతో కోర్టుకు విన్నవించింది సీఐడీ.. ఆరోపించింది. సీఐడీ సీజ్ చేసిన ఫోన్స్‌లో మంత్రి నారాయణ, ఆయన కుమార్తె సింధూర మాట్లాడుకున్న కాల్ రికార్డ్ గుర్తించినట్టు సీఐడీ చెప్పింది. నారాయణ, ఆయన కుమార్తె సంభాషణ కాల్ రికార్డ్‌ను పెన్ డ్రైవ్‌లో వేసి న్యాయమూర్తికి అందజేసింది. అసైన్డ్ భూముల విషయంలో అప్పటి గుంటూరు కలెక్టర్ కాంతి లాల్ దిండే, జేసీ చెరుకూరి శ్రీధర్ ఇబ్బందులు వస్తాయని చెప్పినా మంత్రి నారాయణ పట్టించుకోలేదని కోర్టుకు సీఐడీ తెలిపింది. ఎఫ్ఐఆర్‌ల మీద స్టే ఉంటే ఏ విధంగా విచారణ చేశారని పిటిషనర్ ప్రశ్నించగా.. అసైన్డ్ భూములకు సంబంధించి దాఖలైన వేరే కేసుల్లో సీఐడీ విచారణ చేయగా ఈ అంశాలు వెలుగులోకి వచ్చాయని సీఐడీ చెప్పింది. అయితే, తుది విచారణలో భాగంగా ఇరు వర్గాల వాదనలు విన్న ఏపీ హైకోర్టు.. ఈ రోజు తీర్పు రిజర్వ్ చేస్తూ ఆదేశాలు జారీ చేయడం ఆసక్తికరంగా మారింది.

# సెప్టెంబర్ మూడో వారంలో ఏపీ అసెంబ్లీ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

రావాలనిప్రయత్నిస్తోంది. పీఆర్‌సీ ఉద్యోగి కంట్రీబ్యూషన్ మినహా మిగిలిన అన్ని ప్రయోజనాలు ఇస్తామని చెప్తోంది. అయితే, జీపీఎస్‌లో మరికొన్ని అంశాలు చేర్చాలని ఉద్యోగ సంఘాలు అడుగుతున్నాయి. దీనిపై అధ్యయనం చేసిన నిర్ణయం తీసుకుంటామని ఏపీ సర్కార్ చెప్తోంది. మరోవైపు... జీపీఎస్‌ను కొన్ని ఉద్యోగ సంఘాలు అంగీకరిస్తే... మరికొన్ని ఉద్యోగ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. దీంతో ఉద్యోగ సంఘాల మధ్య పంచాయితీ కొనసాగుతోంది. జీపీఎస్‌పై ఫోకస్ పెట్టిన ఏపీ సర్కార్... 50శాతం పింఛన్ గ్యారంటీతో పాటు పలు ప్రయోజనాలు అందిస్తామని చెప్తోంది.

# ఐసీసీ అరెస్ట్ వారెంట్ జారీ చేసిన తర్వాత పుతిన్ మొదటి విదేశీ పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొంది. దీంతో అధ్యక్షుడి చైనా పర్యటన కోసం క్రెమ్లిన్ సిద్ధమైనట్లు తెలిపింది.రష్యా యుద్ధంలో అతలాకుతలమైన ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలకు గానూ పుతిన్‌పై ఐసీసీ (ఎఅఅ) అరెస్ట్ వారెంట్ జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో అరెస్ట్ భయంతో ఆయన అన్ని విదేశీ పర్యటనలనూ వాయిదా వేసుకుంటూ వస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవలే దక్షిణాఫ్రికాలోని జోహన్నస్‌బర్గ్‌లో జరిగిన బ్రిక్స్ దేశాల సమావేశాలకు కూడా హాజరుకాలేదు. అయితే వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. ఇక సెప్టెంబర్‌లో న్యూఢిల్లీలో జరగనున్న జీ20 శిఖరాగ్ర సమావేశాలకు కూడా పుతిన్ వ్యక్తిగతంగా హాజరుకావడం లేదు. జీ20 సమ్మిట్‌లో కూడా వర్చువల్‌గానే పాల్గొంటారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా పుతిన్ చైనా పర్యటకు ఒప్పుకోవడం గమనార్హం. ఐసీసీ అరెస్ట్ వారెంట్ జారీ చేసిన తర్వాత ఆయన చేయనున్న మొదటి విదేశీ పర్యటన ఇదే.

పుతిన్‌పై అరెస్ట్ వారెంట్

ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలకు గానూ ఈ ఏడాది మార్చిలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఎఅఅ) పుతిన్‌పైఅరెస్ట్ వారెంట్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్(జఎతీజీతినివ)లోని పిల్లల్ని చట్టవ్యతిరేకంగా డిపోర్ట్ చేసినట్లు పుతిన్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో హేగ్‌లోని ఐసీసీ.. రష్యాకు చెందిన చిల్డ్రన్ రైట్స్ కమిషనర్ మారియా లోవా బెలోవాకు కూడా అరెస్టు వారెంట్ జారీ చేసింది.ఐసీసీ ఆదేశాల ప్రకారం.. ఒకవేళ పుతిన్ ఏదైనా ఐసీసీ సభ్య దేశంలో అడుగుపెడితే, అప్పుడు అతన్ని అరెస్టుచేసే అవకాశాలు ఉంటాయి. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో సుమారు 120 సభ్య దేశాలు ఉన్నాయి.అయితే వారెంట్‌ను అమలు చేసే పరిస్థితి మాత్రం అంతర్జాతీయ దేశాల సహకారంపై ఆధారపడి ఉంటుంది.

# గన్నవరం పూర్తి... ఇక గుడివాడపై గురి

**విజయవాడ, ఆగస్టు 30:**

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలని తెలుగుదేశం పార్టీ తహతహలాడుతుంది. ఎన్నికలకు మరో 8 నెలలు సమయం ఉన్నప్పటికీ.. నిత్యం ఏదో ఒక కార్యక్రమాలతో ప్రజల్లోనే ఉంటున్నారు ఆ పార్టీ అధినేత చంద్రబాబు.. ఆయనతో పాటు లోకేష్ యువగళం పాదయాత్రతో ప్రజల్లోనే ఉన్నారు. ఇక టీడీపీ కేడర్‌ను మొత్తం ఎన్నికలయ్యే వరకూ ప్రజల మధ్యలోనే ఉంచేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారు చంద్రబాబు.. బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, ప్రాజెక్టుల యాత్ర పేరుతో కార్యక్రమాలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ.. తాజాగా బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ప్రజల్లోకి వెళ్తుంది. ఓవైపు కార్యక్రమాలు నిర్వహిస్తూనే మరో వైపు నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితి, స్థానిక నాయకల అభిప్రాయాలు తీసుకోవడం, అభ్యర్థులు, ఇన్‌ఛార్జీల ఎంపికపై చంద్రబాబు దృష్టి పెట్టారు. రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీట్లలో కృష్ణా జిల్లాలోని గన్నవరం, గుడివాడ సీట్లు ఎంతో కీలకమైనవి. గన్నవరం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన వల్లభనేని వంశీ, గుడివాడలో ఒకప్పుడు టీడీపీ నుంచి గెలిచిన కొడాలి నానిని ఓడించాలనేది చంద్రబాబు టార్గెట్.. అందుకే ఈ రెండు స్థానాల్లో ఎలాగైనా పాగా వేయాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. అయితే వంశీ, కొడాలి నానిని ఓడించడానికి ప్రజాబలం, ధనబలం ఉన్న నాయకులు కావాలి.. ఇటీవల గన్నవరం నియోజకవర్గానికి యార్లగడ్డ వెంకట్రావును ఇంచార్జిగా ప్రకటించిన టీడీపీ.. వచ్చే ఎన్నికల్లో ఆయన్నే బరిలో దించనుంది. మరి గుడివాడలో ఎవరిని పోటీలోకి దించాలనే దానిపై టీడీపీలో చర్చ జరుగుతుంది.కృష్ణా జిల్లాలో గన్నవరం సీటు యార్లగడ్డ వెంకట్రావుకు దాదాపు కన్‌ఫార్మ్ అయిపోయింది. మరి గుడివాడలో ఎవరిని దించుతారనే చర్చ జరుగుతుంది. గుడివాడలో ఎమ్మెల్యే కొడాలి నాని వరుసగా నాలుగోసారి ఎమ్మెల్యేగా పనిచేస్తున్నారు. మొదట రెండు పర్యాయాలు తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత 20014, 2019లో వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. చంద్రబాబు అంటే ఒంటి కాలిమీద లేస్తారు కొడాలి నాని. అందుకే నానిని కూడా ఎలాగైనా ఓడించాలనేది చంద్రబాబు లక్ష్యం.. కానీ అదంత ఆషామాషీ కాదు.. నానికి అన్ని రకాలుగా సమఉజ్జీని తీసుకురావాలని చంద్రబాబు ఆలోచిస్తున్నారు. ప్రస్తుతం గుడివాడ టీడీపీ ఇంచార్జిగా రావి వెంకటేశ్వరరావు ఉన్నారు. ఈయనతో పాటు గుడివాడలో తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఆశిస్తూ ప్రజల్లోనే ఉంటున్న వెనిగండ్ల రాము కూడా పోటీలో ఉన్నారు. అయితే రావి వెంకటేశ్వరరావు, వెనిగండ్ల రాములో ఎవరో ఒకరికి టిక్కెట్ ఇవ్వడం ద్వారా గెలుపోటములు ఎలా ఉంటాయని చంద్రబాబు లెక్కలు వేస్తున్నారు. నానిని ఢీకొట్టాలంటే సామాజిక సమీకరణాలతో పాటు అంగబలం, ఆర్థికబలం కూడా ఉండాలి. ప్రస్తుతం నియోజకవర్గంలో టీడీపీలో యాక్టివ్ గా ఉన్న వెనిగండ్ల రాముకు టిక్కెట్ ఇస్తే అన్ని సమీకరణాలు కలిసొస్తాయని పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే, రాము కంటే ఇంకా బలమైన నాయకుడు ఎవరు ఉన్నారు అనే దానిపై చంద్రబాబు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. అన్నీ అనుకూలిస్తే వెనిగండ్ల రాముకు టిక్కెట్ ఇవ్వొచ్చంటున్నారు పార్టీలోని సీనియర్ నేతలు.గుడివాడ నియోజకవర్గంలో కొడాలి నాని వరుసగా నాలుగుసార్లు గెలవడం వెనుక సొంత ఇమేజ్ కూడా చాలా వరకూ పనిచేసింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు గుడివాడ టీడీపీకి కంచుకోట. కానీ కొడాలి నాని టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిన తర్వాత ఆ కంచుకోట కాస్తా వైసీపీకి ఫేవర్‌గా మారిపోయింది. ఇక్కడ పార్టీకి తిరిగి పాత వైభవం తీసుకొచ్చేందుకు చంద్రబాబు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కొడాలి నానికి మాస్ లీడర్‌గా ఇక్కడి ప్రజల్లో ఆదరణ ఉంది. దానికి తోడు ఫ్యాన్ గాలి కూడా బలంగా వీయడం కొడాలికి కలిసొచ్చే అంశం. అయితే ఇటీవల గుడివాడ అభివృద్ధిపై కొడాలి నానిపై తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు టీడీపీ నేతలు. దీంతో కొడాలి నానికి కాస్త వ్యతిరేకత ఉందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. టీడీపీ నుంచి వెనిగండ్ల రాముకు టిక్కెట్ ఇస్తే కమ్మ, ఎస్సీ సామాజిక వర్గాల నుంచి బలమైన ఓటు బ్యాంకు అనుకూలంగా ఉంటుందని లెక్కలు వేస్తున్నారు. ఇప్పటికే సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఉంటున్న వెనిగండ్ల రాము ఎన్నారై కావడంతో అన్ని విధాలుగా కొడాలి నానిని ఢీకొట్టగలడని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే గుడివాడ విషయంలో ఎలాంటి ఏమరుపాటుకు గురికాకుండా పక్కా లెక్కలతో దిగాలనుకుంటున్నారు చంద్రబాబు. అభ్యర్థి విషయంలో కాస్త ఆలస్యమైనా గెలుపు గుర్రానికే టిక్కెట్ ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నారు. మరి గుడివాడ టీడీపీ బరిలో ఎవరు ఫైనల్ అవుతారనేది ఎన్నికల సమరం వరకు వేచిచూడాల్సిందే.

# ఇక ఈజీగా రిజిస్ట్రేషన్

**విజయవాడ, ఆగస్టు 30:**

ఆంధ్రప్రదేశ్‌లో ఈనెల 31 నుంచి అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కొత్త సాఫ్ట్‌వేర్‌ను అమల్లోకి తెస్తోంది ఏపీ ప్రభుత్వం. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా వినియోగదారుల సమయం వృథా అవ్వదు అంటున్నారు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రామకృష్ణ. “కార్డ్ ప్రైమ్” సాఫ్ట్‌వేర్ ద్వారా నేరుగా రిజిస్ట్రేషన్‌కు డిజిటల్ సైన్ ద్వారా అప్లయ్ చేస్తే.. నేరుగా డాక్యుమెంట్‌ను మెయిల్ చేస్తామంటున్నారు. ఈ నెల 15 లోపు అన్ని చోట్లా అమల్లోకి తెస్తామన్నారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖను రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీ వైపుకు నడిపిస్తోంది. కంప్యూటర్ ఎయిడెడ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ రిజిస్ట్రేషణ్ డిపార్ట్‌మెంట్ (కార్డ్)ను ఆధునీకరించి కార్డ్ 2.0కు రూపకల్పన చేస్తోంది ప్రభుత్వం. దీని ద్వారా స్టాంపు పేపర్లు, సంతకాలతో పనిలేకుండా సులువుగా రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు. కేవలం బయోమెట్రిక్ ద్వారా వేలిముద్ర వేయడానికి 5 నుంచి 10 నిమిషాలు వుంటే సరిపోతుందని అధికారులు చెబుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం బయట జరిగే పనిని సులభంగా ఆన్‌లైన్లోనే చేసుకోవచ్చు. దీనిని పబ్లిక్ డేటా ఎంట్రీ ఇంటిగ్రేషన్ అంటారు.

# దేవినేని ఉమా హౌస్ అరెస్ట్

**విజయవాడ**

మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు ను పోలీసులు బుధవారం హౌజ్ అరెస్టు చేసారు. మంగళవారం అర్ధరాత్రి నుండి అయన గొల్లపూడి ఇంటి దగ్గర పోలీసులు పహారా కాస్తున్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ ఇసుక దోపీడీకి పాల్పడుతోందని ఆరోపిస్తూ తెలుగు దేశం పార్టీ నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ఇసుక దోపిడీపై 28,29,30 తేదీలలో టీడీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇబ్రహీంపట్నంలో ఉన్న డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడి, తరువాత .. వైసీపీ ఇసుక దోపిడీ గురించి టీడీపీ సేకరించిన ఆధారాలను మైనింగ్ డైరెక్టర్ కు చూపించి వైసీపీ చేస్తున్న ఇసుక దోపిడీ అరికట్టాలని వినతి పత్రాలు అందజేసే క్రమంలో అర్ధరాత్రి నుంచి గొల్లపూడి పోలీసులు ఆంక్షలు విధించారు.

# మాజీ ఎంపి కొనకళ్ల హౌజ్ అరెస్టు

**మచిలీపట్నం**

ప్రభుత్వం చేస్తున్న అక్రమ మైనింగ్ ఇసుక తవ్వకాలను వివరించడానికి ఇబ్రహీం పట్నంలోని డిఎంజీ ప్రధాన కార్యాలయనికి వెళుతున్న కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యుడు కొనకళ్ళ నారాయణరావుని పోలీసులు అడ్డగిస్తూ హౌస్ అరెస్ట్ చేసారు.ఈ సందర్భంగా కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి సహజ వనరులను దోచుకొని ప్రజలకు అందనంత ఎత్తు లో పెట్టిందని ఈ రోజు ఇసుకను వాళ్ళ ఇష్టనుసారంగా తవ్వుకొని అమ్ముకొంటూ ఇసుక రేట్లు పెంచి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేసారని అయన అగ్రహం వ్యక్తం చేసారు. అదేవిధంగా ఇసుక క్వారిల వద్ద అధికారులు ఇచ్చే వే బిల్లులో ఎంత మొత్తంలో ఇసుక లోడ్ అవుతుందని? ఎంత రేటుకు అమ్ముతున్నారని? ఎవరికీ అమ్ముతున్నారని? కనీస సమాచారం లేకుండా ఇసుక సరఫరా చేస్తుంటే వారికీ స్థానిక శాసన సభ్యులు కూడా మద్దతుగా నిలవడం చాలా దారుణం అన్నారు. రాష్ట్రంలో లో ఈ వైసీపీ నాయకులు సహజ వనరులు దోచుకొంటున్న దాని గురించి ఇబ్రహీంపట్నం లోని డిఎంజీ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులను అక్రమ హౌస్ అరెస్ట్ చేయడం దుశ్చర్య అని ఈ అక్రమ అరెస్ట్ లను అయన తీవ్రంగా ఖండిచారు.

# టీడీపీ-బీజేపీ-జనసేన పార్టీల పొత్తు..?

**విజయవాడ, ఆగస్టు 30:**

ఒకరేమో కేంద్రంలోని అధికారపార్టీకి జాతీయ అధ్యక్షుడు.. మరొకరు అదే పార్టీకి రాష్ట్ర అధ్యక్షురాలు.. ఇంకొకరేమో ఏపీలోని ప్రతిపక్ష పార్టీకి అధినేత.. వెళ్లింది ఒక పని మీద.. కానీ, అక్కడ మరో ఆసక్తికర విషయం చోటుచేసుకుంది. వీరంతా సపరేటుగా భేటీ కావడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో దుమ్ముదుమారం రేపుతోంది. ఎన్టీఆర్ 100 స్మారక నాణెం విడుదల సందర్భంగా ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబునాయుడు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో చర్చలు జరిపారు. ఈ చర్చల్లో ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి కూడా ఉండటం ఏపీ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. ఒకపని మీద అయితే, అక్కడ మరొకటి చోటుచేసుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా వీరి కలయిక వెనుక ప్రధాన కారణం.. వచ్చే ఎన్నికల్లో పొత్తు కోసమేనా అనే చర్చ జరుగుతోంది.2019 ఎన్నికలకు ముందు టీడీపీ–బీజేపీల మధ్య గ్యాప్ మొదలైంది. ఎన్నికల నాటికి అది మరింత ముదిరి ఎవరికి వారే అన్నట్టు తయారయ్యింది. 2019 ఎన్నికల ఫలితాల్లో టీడీపీ దారుణ ఓటమికి గురికావడంతో కొన్నాళ్ల పాటు వారి బంధం సైలెంట్ అయిపోయింది. ఆ తరువాత మారిన పరిణామాల దృష్ట్యా ఏపీలో తిరిగి పట్టు సాధించేందుకు అటు బీజేపీ ఇటు జనసేన పార్టీలతో కలిసి నడిచేందుకు చంద్రబాబు ప్లాన్లు వెయ్యడం మొదలెట్టారు. 2024 ఎన్నికలు దగ్గర పడే కొద్దీ అవి ఒక్కొక్కటిగా అమలు చెయ్యడం స్టార్ట్ చేశారు. జనసేన విషయంలో ఇప్పటికే చంద్రబాబు అవి దాదాపు వర్కౌట్ అయినట్టే కనిపిస్తున్నాయి. ఇటు బీజేపీతో కూడా కలసినడిచేందుకు ప్రయత్నాలు అన్ని రకాలుగా సాగుతూ వస్తున్నాయి. అందులో భాగంగా గతంలోనూ అమిత్ షాను, జేపీ నడ్డాను కలిశారు. ఆ తర్వాత నుంచి రెండు పార్టీల మధ్య బంధం క్రమంగా బలపడుతున్నట్టు కనిపిస్తూ వచ్చింది. తాజాగా రాష్ట్రపతి భవన్ వేదికగా ఎన్టీఆర్ 100 స్మారక నాణెం విడుదల కార్యక్రమంలో చంద్రబాబు– జేపీ నడ్డా, పురంధేశ్వరి మధ్య జరిగిన భేటీతో ఇక రెండు పార్టీల మధ్య స్నేహం పూర్తిగా స్థాయిలో చిగురించి నట్టేననని.. దాన్ని అధికారికంగా ప్రకటించి చేతులు కలపడమే తరువాయన్న విశ్లేషణలు ఏపీ రాజకీయాల్లో వెల్లువెత్తుతున్నాయి.మరోవైపు తాజా పరిణామాలపై వైసీపీ ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరిపై డైరక్ట్ ఎటాక్ స్టార్ట్ చేసింది. అయితే ఈ ఏటాక్ వెనుక కూడా కారణం లేకపోలేదు. నిజానికి కొన్ని నెలల క్రితం శ్రీకాళహస్తిలో జేపీ నడ్డా సభతో వైసీపీపై మొదలైన ఎదురుదాడి విశాఖలోని అమిత్ షా సభతో పతాక స్థాయికి చేరింది. ఆ తర్వాత నుంచి ఢిల్లీలో అన్ని విషయాల్లోనూ బీజేపీకీ వైసీపీ మద్దతిస్తూ వస్తున్నప్పటికీ ఏపీలో మాత్రం రెండు పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పురంధేశ్వరి వచ్చిన తర్వాత ఈ గొడవ ముదురు పాకాన పడింది. ఓ దశలో పురంధేశ్వరి బీజేపీ అధ్యక్షురాలిగా కాకుండా టీడీపీ ప్రతినిధిగా మాట్లాడుతున్నారంటూ వైసీపీ నేతలు మండిపడుతూ వచ్చారు. తాజాగా వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా తన ట్వీట్లో పురంధేశ్వరిని కూడా ప్రధానంగా టార్గెట్ చేశారు. ఓ దశలో టీడీపీ–బీజేపీ–జనసేన కలిసి వెళ్తే వైసీపీకి వచ్చిన నష్టమేంటని ప్రశ్నించారు బీజేపీ ఎంపీ సుజనా చౌదరి. మొత్తంగా చూస్తుంటే? ప్రస్తుతానికి ఏపీలో టీడీపీ–బీజేపీ–జనసేన పార్టీల పొత్తు విషయంలో మూడు పార్టీలు దాదాపు ఒక క్లారిటీకి వచ్చినట్టే కనిపిస్తోంది. అయితే అధికారికంగా ఎప్పుడు ప్రకటిస్తారన్నది మాత్రం ప్రస్తుతానికి క్వశ్చన్ మార్కే. బహుశా త్వరలో జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ఈ విషయంలో పూర్తి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అప్పటి వరకు అటు వైసీపీ–ఇటు టీడీపీ–బీజేపీ–జనసేన పార్టీల మధ్య ఈ పొత్తు పంచాయతీలు కంటిన్యూ అవుతునే ఉంటాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

# అక్క అనుమానస్పద మృతి-చెల్లెలు మిస్సింగ్

**జగిత్యాల**

కోరుట్ల పట్టణం బీమునిదుబ్బలో అక్క అనుమానస్పద స్థితిలో మృతి చెందగా చెల్లి ఓయువకుడితో పరారీలో ఉండటంతో అనుమానాలు రేకెత్తుతున్నాయి. పోలీసుల కథనం ప్రకారం బీమునిదుబ్బలో బంక శ్రీనివాస్ రెడ్డి, మాధవి దంపతులు నివాసముంటున్నారు. వీరికి దీప్తి (24), చందన, సాయి ముగ్గురు పిల్లలు, దీప్తి ఓ సాఫ్ట వేర్ కంపెనీలో సుమారు ఏడాదిన్నర క్రితం చేరింది. ఇంటి వద్దనే ఉంటూ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తుంది. చందన ఇటీవల బీటెక్ పూర్తి చేయడంతో ఇంటివద్దనే ఉంటుంది. సాయి బెంగళూర్లో డిగ్రీ చదువుతున్నాడు. శ్రీనివాస్ రెడ్డి దగ్గరి బంధువుల గృహప్రవేశం హైదరాబాద్ లో ఉండటంతో ఆదివారం భార్య మాధవితో కలిసి వెళ్లగా, ఇంట్లో దీప్తి, చందన ఇద్దరే ఉన్నారు. సోమవారం రాత్రి 10 గంటలకు తల్లిదండ్రులు ఇద్దరు కూతుర్లతో చరవాణీలో మాట్లాడారు. మంగళవారం మధ్యాహ్నం కూతుర్లకు ఫోన్ చేయగా పెద్దకూతురు దీప్తి ఫోన్ తీయకపోగా, చిన్నకూతురు చందన ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. వెంటనే ఇంటి ముందు నివాసమున్న వారికి ఫోన్ చేసి తమ కూతుర్లు ఫోన్ తీయడం లేదని చెప్పారు. ఇంటి ముందున్న వారు వెళ్లి తలుపులు తీసి చూడగా సోఫాలో దీప్తి మృతి చెంది ఉన్నట్లు వారికి కనిపించింది. చందన ఇంట్లో కనిపించకపోవడంతో విషయం తల్లిదండ్రులకు చరవాణీ ద్వారా సమాచారం అందించారు స్థానికులు. విషయం పోలీసులకు తెలియడంతో పోలీస్ లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. చెల్లెలు చందన ఆచూకికోసం కోసం పోలీసులు కోరుట్ల బస్టాండ్ లోని సీసీ కెమరాలను పరిశీలించగా చందన, ఓయువకుడు ఉదయం 5.12 నిమిషాల నుంచి 5.16 నిమిషాల వరకు నిజామాబాద్ బస్సులు ఆగేచోట కూర్చోని ఉన్నట్లు రికార్డు అయింది. హైదరాబాద్ నుంచి తల్లిదండ్రులు సాయంత్రం ఇంటికి చేరుకుని కూతురు మృతదేహంపైపడి బోరున విలపించారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కో వర్కింగ్ స్పేస్ కు పెరుగుతున్న డిమాండ్

**బెంగళూరు, ఆగస్టు 30:**



ఆఫీస్ లీజింగ్‌లో కో-వర్కింగ్ స్పేస్ రంగం దుమ్మురేపుతోంది. 2022-23 ఆర్థిక ఏడాదితో పోలిస్తే 23 శాతం వృద్ధి నమోదు చేసింది. రాబోయే రెండు మూడేళ్లలో 15-20 శాతం పెరుగుతుందని అనరాక్ రీసెర్చ్ వెల్లడించింది. ఫ్లెక్సీ ఆఫీస్ ప్లేస్‌లకు డిమాండ్ పెరగడమే ఇందుకు కారణమని తెలిపింది.రెగ్యులర్ ఆఫీస్ లీజింగ్ 2020 ఏడాదిలో రికార్డు సృష్టించింది. దేశంలోని అగ్రగామి ఏడు నగరాల్లో 43 మిలియన్ స్క్వేర్ ఫీట్లతో శిఖర స్థాయికి చేరుకుంది. దాంతో పోలిస్తే 2023లో లీజింగ్ 12 శాతం మేర తగ్గిపోయింది. ఉద్యోగులు తిరిగి కార్యాలయాలకు రాకపోవడం, వర్క్ ఫ్రమ్ హోమ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వడమే ఇందుకు కారణాలు. టాప్ 7 నగరాల్లో ఆఫీస్ లీజింగ్ 36.11 మిలియన్ స్క్వేర్ ఫీట్లకు తగ్గిపోయింది.పుణె నగరం కో-వర్కింగ్ స్పేస్ లావాదేవీల్లో రికార్డులు సృష్టిస్తోంది. గతేడాది 40 శాతం వాటా దీని సొంతం. 30 శాతంతో బెంగళూరు రెండో స్థానంలో నిలిచింది. నగరంలోని కో వర్కింగ్ స్పేస్, ఐటీ, ఐటీ అనుబంధ రంగాల పరిశ్రమలు మార్కెట్ లీడర్లుగా అవతరించాయి. కమర్షియల్ స్పేస్ డిమాండ్‌లో వరుసగా 33, 29 శాతం వాటా ఆక్రమించాయి.ఈ ట్రెండ్ బెంగళూరుకే పరిమితం కాలేదని అనరాక్ తెలిపింది. స్థిర కార్యాలయ ఖర్చులకు కంపెనీలు ప్రత్యామ్నాయాలు వెతుకుతున్నాయని పేర్కొంది. ఫ్లెక్సీ ఆఫీస్ స్పేస్‌లో కోల్‌కతా సైతం అధిక వాటా కలిగి ఉంది. ఆఫీస్ లీజింగ్‌లో ఐటీ, ఐటీఈఎస్‌దే ఆధిపత్యం. లావాదేవీల వాటాలో 36 శాతం వీటిదే. నగరంలోని మొత్తం ఆఫీస్ లీజింగ్‌లో కో వర్కింగ్ స్పేస్‌ది 21 శాతం వాటా. భవిష్యత్తులోనూ కో వర్కింగ్ రంగం మరింత వృద్ధిని సాధిస్తుందని అనరాక్ అంచనా వేసింది. పని తీరులో ప్రాథమిక మార్పులు రావడంతో భవిష్యత్తులోనూ రెగ్యులర్ ఆఫీస్ లీజింగ్ తగ్గుతుందని తెలిపింది.

కరోనా తర్వాత కార్యాలయంలో పనిచేయడంపై యాజమాన్యాలు తీసుకున్న నిర్ణయాల ప్రభావం అలాగే కొనసాగుతుందని మైహెచ్‌క్యూ సీఈవో, కో ఫౌండర్ ఉత్కర్ష కవాత్ర అంటున్నారు.'ఉద్యోగులను ఆఫీసులకు తిరిగి రప్పించాలని తీసుకున్న నిర్ణయంపై చాలా కంపెనీలు పశ్చాత్తాపం చెందుతున్నాయి. సమయంతో పాటు ముందుకు సాగలేకపోతున్నామనే అసమర్థత నుంచి ఈ నిర్ణయం వచ్చింది. ఐటీ, ఐటీ అనుబంధ రంగాల్లో లేఆఫ్‌లతో సమానంగా అట్రిషన్ రేటు పెరిగింది. మళ్లీ పాత రోజులకు అలవాటు పడేలా చేయాలనుకున్న నిర్ణయం ప్రతికూల పరిణామాలకు దారితీసింది' అని ఉత్కర్ష అన్నారు.హైబ్రీడ్ వర్క్ కల్చర్‌ను కొనసాగించడమే మంచిదని మరికొందరు విశ్లేషకులు అంటున్నారు. ఎక్కువ శాతం మంది ఫ్లెక్సిబిలిటీని కోరుకుంటున్నారని ఓ సర్వేలో తేలింది. వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌కు ఇదెంతగానో ఉపయోగపడుతోందని వెల్లడించింది. రెండు వర్గాలకూ ఇది విన్ విన్ సిచ్యువేషన్‌గా తెలిపింది.సీల్ హెచ్ఆర్, ఎకనామిక్ టైమ్స్ సంయుక్తంగా ఓ సర్వే నిర్వహించాయి. వివిధ రంగాల్లోని 3800 పైగా ఉద్యోగులు ఇందులో పాల్గొన్నారు. వారిలో 76 శాతం మందికి పైగా ఉద్యోగులు హైబ్రీడ్ లేదా వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని కోరుతున్నారు. ఒకవేళ కంపెనీలు ఆఫీసులకు రమ్మని ఒత్తిడి చేస్తే, ఫ్లెక్సిబిలిటీకి అంగీకరించకపోతే ఇతర అవకాశాలను అన్వేషిస్తామని 73 శాతం మంది కుండ బద్దలు కొట్టారు. ఇక 35 శాతం మంది కార్యాలయాల్లో ఎక్కువ రోజులు పనిచేయాలన్న నిర్ణయాన్ని స్వాగతించారు

# విశాఖ కోర్టుకు కోడికత్తి కేసు నిందితుడు

**విశాఖపట్నం**

విశాఖ ఎన్ఐఏ కోర్టులో కోడి కత్తి కేసు విచారణకు నిందితుడు శ్రీనును హాజరయ్యాడు. రాజమ హేం ద్రవరం జైలులో రిమాండ్ ఖైదీగా ఉంటున్న శ్రీను ను విచారణ సందర్భంగా విశాఖకు తీసుకువచ్చారు. శ్రీను కుటుం బసభ్యులు సైతం ఇక్కడకు చేరుకున్నా రు. ఇప్పటివరకు విజయవాడ ఎన్ఐఏ కోర్టులో విచా రణ జరిగింది. జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు 2018 అక్టోబర్ 25న విశాఖ ఎయిర్పో ర్టులో ఆయనపై దాడి జరిగింది. నింది తుడు శ్రీను.. కోడి పందేల్లో ఉపయెగిం చే కత్తితో దాడి చేయడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఐదేళ్ల నుంచి కోడి కత్తి కేసు విచారణ విజ యవాడలోని ఎన్ఐఏ కోర్టులో కొనసాగింది. కేసులో కుట్ర కోణం లేదని ఎన్ఐఏ ఇప్పటికే తేల్చినా.. ఇప్పటికి నిందితుడు శ్రీనుకు బెయిల్ మంజూరు కాలేదు. సీఎం జగన్ హాజరుకావాలని లేదా బెయిల్ ఇవ్వాలని శ్రీను తరపు న్యాయవాది సలీం విజ్ఞప్తి చేశారు. కోర్టుకు వెళ్లే ముందు శ్రీను తరఫు న్యాయవాది సలీం మాట్లాడారు. జగన్ ఎన్వోసీ అయినా ఇవ్వాలి, వాదనలైనా వచ్చి వినిపించాలని అన్నారు. కేసులో కుట్ర కోణం లేదని ఎన్ఐఏ ఇప్పటికే చెప్పిందని శ్రీను తరపు న్యాయవాది గుర్తు చేసారు.న రాజకీయాల కోసమే కేసును వాయిదా వేస్తున్నట్లున్నారు అని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మంగపేటలో పులి సంచారం

**సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మంగపేట గ్రామ శివారు అటవీ ప్రాంతంలో పులి సంచారం స్థానికులను భయబ్రాంతులకు గురి చేసింది. ఇప్పటికే జిన్నారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో పులి సంచారం ఆనవాళ్ళు లభించాయి. అనేక సందర్భాల్లో మూగజీవాలను చంపిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇదిలా ఉండగా బుధవారం మేతకు వెళ్లిన అవుపై దాడి చేసి మెడను కొరికి చంపేసింది పులి. దీంతో అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసారు గ్రామస్తులు. ఇప్పటికే అనేక సార్లు అటవీ శాఖ అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పులి దాడులకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని, పులిని భందించాలని డిమాండ్ చేస్తున్నారు

## దుర్గ గుడిలో వైభవంగా పవిత్రోత్సవాలు

**ఇంద్రకీలాద్రి**

కనక దుర్గ ఆలయంలో బుధవారం నుంచి పవిత్రోత్సవం ప్రారంభమయింది. ఈ పవిత్రోత్సవములు 108 పోగులతో 108 ముడులు వేసి అమ్మవారికి, దేవతా మూర్తులకు పవిత్రధారణ చేయడం జరుగుతుంది. ఈ క్రతువంతయూ సర్వప్రాయశ్చిత్త విధివిధానములతో వైదికోత్తముగా నిర్వహిస్తారు. పవిత్రోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం 3 గం.లకు శ్రీ అమ్మవారికి సుప్రభాతం, స్నపనాభిషేకం అనంతరం ప్రాతఃకాలార్చన, పవిత్రధారణ, తదుపరి ఉదయం గం.09.00 ల నుండి భక్తులకు శ్రీ అమ్మవారి దర్శనము అనుమతించారు.

పవిత్రోత్సవాల సందర్భంగా అన్ని ఆర్జిత సేవలు (ప్రత్యక్షము మరియు పరోక్షము) నిలిపివేసారు. అమ్మవారికి, స్వామి వారికి నిర్వహించు అన్ని నిత్య కైంకర్యములను దేవస్థాన అర్చకులు మాత్రమే నిర్వహిస్తారు.

## తుమ్మలను కలిసిన స్థానిక నేతలు

**భద్రాద్రి కొత్తగూడెం**

గండుగులపల్లిలోని నివాసంలో మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావును కూసుమంచి మండల నాయకులు కలిసారు. తుమ్మల తన అభిమానులు తో సుదీర్ఘంగా చర్చించారు. ప్రజాక్షేత్రం లోనే ఉండాలని తన అనుచరులకు సూచించారు. మీ కోసం పోటీ చేస్తానని అన్నారు. తుమ్మల ను కాంగ్రెస్ ఎంపీటీసీ, సర్పంచ్ల తో పాటు పలువురు నాయకులు కలిసారు.

## అధిక ధరలకు వ్యతిరేకంగా సీపీఎం అందోళన



**విజయవాడ**

అధిక ధరలు,విద్యుత్ బారాల కు వ్యతిరేకంగా విజయవాడ బీసెంట్ రోడ్ లో ప్రచార క్యాంపెను, సంతకాల సేకరణలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. ధరలు తగ్గించాలని, విద్యుత్ బారాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. భారాలు తగ్గించకపోతే ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ఈ ప్రభుత్వాలకు ప్రజలు తగు బుద్ధి చెబుతారు. ఈ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ వారం రోజులు పాటు ఆందోళనలకు పిలుపునిచ్చింది. వాటిల్లో ప్రజలు భాగస్వాములు కావాలి.

## యాదవుల నిరసన ర్యాలీ

**నల్గోండ**

జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వడ్డే జానయ్య యాదవ్ పై మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఒకేరోజు దాదాపు 75 కేసులు పెట్టడాన్ని జాతీయ యదవ హక్కుల పోరాట సమితి ఖండించింది. జానయ్య యాదవ్ పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని అదేవిధంగా మా మంత్రి జగదీశ్వర్ రెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. జాతీయ యదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అధ్యక్షుడు మేకల రాములు యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలకల శ్రీనివాస్ యాదవ్, రాందేవ్ యాదవ్, యూత్ అధ్యక్షుడు రాజు యాదవ్ ఆధ్వర్యంలో నల్గొండ క్లాక్ టవర్ దగ్గర ర్యాలీ నిర్వహించారు. అందోళనకారులను పోలీసులు అరెస్టు చేసి నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించారు.

## నడిరోడ్డుపై కత్తితో దాడి

**నంద్యాల**

నడిరోడ్డులో అందరూ చూస్తుండగానే వ్యక్తిపై కత్తితో దాడి ఘటన కలకలం సృష్టించింది. డోన్ వ్యవసాయ మార్కెట్ వద్ద లక్ష్మన్నపై దాడి జరిగింది. పాత కక్షల నేపథ్యంలో లక్ష్మన్నపై దుండగులు దాడికి పాల్పడ్డారు. విచక్షణారహితంగా ఆయన ముఖంపై దాడి చేశారు. బాధితుడి పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూలుకు తరలించారు. లక్ష్మన్న ప్యాటిల్లి మండలం చంద్రాపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. పాతకక్షల నేపథ్యంలోనే ఈ దాడి జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# కడప జిల్లాల్లో 3 టిక్కెట్లపై ఫ్యామిలీ గురి

**కడప, ఆగస్టు 30:**

తెలుగుదేశం పార్టీ టికెట్ల వేటలో ఆశావహులు వేగం పెంచారు. ఉమ్మడి కడప జిల్లాలో పులివెందుల, జమ్మలమడుగు అసెంబ్లీలకు ఇప్పటికే ఆ పార్టీ టికెట్లు ఖరారు చేయగా మిగిలిన నియోజకవర్గాల్లో ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీ బిజీగా ఉన్నారు. ఒక్కోచోట ఇద్దరు, ముగ్గురు టికెట్ కోసం ప్రయత్నాలు చేయడం సాధారణమే అయినా.. ఉమ్మడి కడపలో ఒకే కుటుంబం మూడు టికెట్లపై గురి పెట్టడం ఆసక్తికరంగా మారింది. మరి రానున్న ఎన్నికల్లో టికెట్ ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి. ఉమ్మడి కడప జిల్లాలో దివంగత ఆర్ రాజగోపాల్ రెడ్డి కుటుంబం అందరికీ సుపరిచితం. ఆర్ రాజగోపాల్ రెడ్డి 1962 నుంచి 1994 వరకు లక్కిరెడ్డిపల్లి అసెంబ్లీ నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తూ వచ్చారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రి పదవులు కూడా చేపట్టారు. 1994లో ఆయన కుమారుడు ఆర్ రమేష్ కుమార్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నుంచి లక్కిరెడ్డిపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014లో ఆయన సోదరుడు ఆర్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించి.. ప్రస్తుత ఎంపీ అవినాష్ రెడ్డిపై పోటీ చేశారు. రాజకీయంగా ఈ కుటుంబానికి ప్రత్యేక స్థానం ఉన్నా 1999 తర్వాత విజయం వరించలేదు. ఈ నేపథ్యంలో మరికొన్ని నెలల్లోనే జరగనున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలపై ఈ కుటుంబం దృష్టి సారించింది. కడప పార్లమెంటు, అసెంబ్లీ, రాయచోటి అసెంబ్లీ స్థానాలపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే ఈ కుటుంబం నుంచి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఉన్న ఆర్ శ్రీనివాస్ రెడ్డికి కడప పార్లమెంటు అభ్యర్థిత్వాన్ని పార్టీ అధినేత చంద్రబాబు ఖరారు చేశారు. కడప పార్లమెంటు అభ్యర్థిత్వాన్ని ఇప్పటికే దక్కించుకున్న ఆర్ శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ టికెట్ ఆయన సతీమణి మాధవికి ఇప్పించుకోవాలన్న ప్రయత్నాల్లో ఉన్నారు. అయితే ఇక్కడి నుండి సీనియర్ టీడీపీ నేత జీ లక్ష్మిరెడ్డి తన కోడలు, 49వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవికి టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. కడప కార్పొరేషన్‌లో 50 డివిజన్లలో ఎన్నికలు జరిగితే ఉమాదేవి మాత్రమే తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గెలుపొందడం వారికి కలిసొచ్చే అంశం. మైనార్టీల నుంచి కడప అసెంబ్లీ ఇన్చార్జి అమీర్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి కూడా టికెట్ రేసులో ఉన్నారు. దీంతో కడప టికెట్ ఎవరికన్నది ఆసక్తికరంగా మారింది. రాయచోటి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఆర్ఆర్ కుటుంబం నుంచే మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి టీడీపీ టికెట్‌పై ధీమాతో ఉన్నారు. ఆయన రాయచోటి అసెంబ్లీ ఇంచార్జిగా కూడా కొనసాగుతున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జనంలోకి దూసుకెళు తున్నారు. అయితే ఇక్కడ నుంచి కూడా తెలుగుదేశం టికెట్ కోసం మరో టీడీపీ నాయకుడు రాంప్రసాద్ రెడ్డి గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఈయనతోపాటు మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. ఇప్పటి వరకు రమేష్ రెడ్డికి టికెట్ ఖరారు చేస్తూ ప్రకటన రాకపోవడంతో రాయచోటి టికెట్‌పై కూడా చర్చ జరుగుతోంది. ఇలా ఆర్ఆర్ కుటుంబం నుంచి ఆర్ శ్రీనివాసరెడ్డి కడప పార్లమెంటు స్థానానికి అభ్యర్థిగా ఖరారు కాగా ఆయన సతీమణి ఆర్ మాధవి కడప అసెంబ్లీ టికెట్ రేసులో, ఆర్ రమేష్ కుమార్ రెడ్డి రాయచోటి టికెట్ రేసులో ఉంటూ మూడు టికెట్లపై ఫోకస్ పెట్టడం ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో ఆసక్తిగా మారింది.

# నెల్లూరులో అతి ఎత్తైన రైల్వే బ్రిడ్జి

**నెల్లూరు, ఆగస్టు 30:**

శంలోనే అతి పొడవైన రైల్వే వంతెన కేరళలోని వెంబనాడ్ వద్ద ఉంది. ఇపుడు అంతకన్నా పెద్దది అనడం కన్నా ఎత్తైన, భిన్నమైన రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయింది. ఇంతకు ఆ వంతెన ఎక్కడ ఉంది.. దాని ప్రత్యేకత ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. దేశంలో అత్యంత ఎత్తైన కొండ ప్రాంతాల్లోనూ, నదులపైన రైల్వే వంతెనలు చాలానే ఉన్నాయి. అతి పొడవైన వంతెన కేరళలోని కొచ్చి ప్రాంతంలో ఉంది. సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ వంతెన నీటి సరస్సుపై ఉంటుంది. కానీ అంత పొడవు కాకున్నా మరో పెద్ద వంతెన.. అది కూడా భిన్నమైన వంతెన.. ఇప్పుడు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అదే ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లాలోని గూడూరు, నెల్లూరు జిల్లాలోని మనుబోలు రైల్వేస్టేషన్ల మధ్య నూతనంగా నిర్మించిన 2.2 కిలోమీటర్ల రైల్వే ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. అది కూడా కింద రైల్వే లైన్.. ఫ్లయ్ ఓవర్?పై కూడా రైల్వే ట్రాక్.. అలా అని వేర్వేరు మార్గం కూడా కాదు. విజయవాడ చెన్నై వెళ్లే మార్గమే. గూడూరు ? మనుబోలు మధ్య నిర్మించిన రైల్ ఓవర్ రైల్ (ఆర్వోఆర్) జోన్ లోనే అతి పొడవైనదిగా గుర్తింపు పొందినట్టు రైల్వే అధికారులు తెలిపారు. రెండేళ్లలోనే ఆర్వోఆర్ పనులు పూర్తిచేసిన రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ అధికారులు తక్కువ సమయంలోనే ఈ నిర్మాణ పనులను పూర్తి చేశారు. విజయవాడ- గూడూరు మధ్య మూడో లైను పనులు కోసం దక్షిణ మధ్య రైల్వే రూ.3,240 కోట్లు మంజూరు చేసిందని, ఇందులో భాగంగా ఈ బ్రిడ్జిని నిర్మించినట్లు చెప్పారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 32.5 టన్నుల యాక్సిల్ లోడుతో రైళ్లు సజావుగా నడిపేలా వంతెన నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. గూడురు రైల్వే జంక్షన్ పరిధిలో అత్యధికంగా రైళ్ల రాకపోకలు సాగుతున్న నేపథ్యంలో ఫ్లైఓవర్ ఎంతగానో ఉపయోగపడుతుందని జీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ఈ బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో విజయవాడ- రేణిగుంట, చెన్నై- విజయవాడ మధ్య ఎలాంటి అంతరాయం లేకుండా రైళ్ల రాకపోకలు సాగుతాయని.. ఈ మార్గంలో రైళ్ల సగటు వేగం కూడా మెరుగవుతుందని రైల్వే అధికారులు అంటున్నారు. ఇక మరో ప్రయోజనం కూడా ఈ భారీ వంతెన వల్ల ఉంది. అదే విజయవాడ నుంచి గూడూరు మీదుగా వెళ్లే రైళ్ల ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండనుంది. కొత్తగా నిర్మించిన ఈ వంతెన గూడూరు వరకు ఎడమ వైపు ఉండగా.. ఇక్కడ రైల్వే ట్రాక్ పై నుంచే కుడి వైపుకు వెళుతుంది. దీంతో తిరుపతి రైళ్లకు ఆలస్యం లేకుండా ఉంటుంది. ఇక ఇదే ప్రాంతంలో వరదలు వచ్చిన ప్రతి సారి ట్రాక్ పైకి వరదనీటి కారణంగా రైళ్ల రాకపోకలకు ఆటంకాలు ఏర్పడు తున్నాయి. అలాంటప్పుడు ఈ వంతెన అత్యవసర మార్గంగా ఉపయోగ పడుతుందని ప్రయాణికులు అంటున్నారు.

## చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో రాజకీయంగా కీలక మార్పులు...

**గుంటూరు, ఆగస్టు 30:**

దేశ నిర్మాణంలో భాగం కావాల నుకుంటున్నానని అది ఏ రూపంలో అన్నది కాలమే నిర్ణయిస్తుందని ఢిల్లీలో మీడియాతో నిర్వహించి చిచ్ చాట్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు వ్యాఖ్యానించారు. నేరుగా ఆయన ప్రకన చేయలేదు కానీ.. దేశ నిర్మాణం గురించి మాట్లాడారంటే..అది జాతీయ రాజకీయాలే కావొచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. చంద్రబాబునాయుడు ఇప్పటి వరకూ జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు కానీ నేరుగా ఎప్పుడూ ఢిల్లీ స్థాయిలో పదవులు చేపట్టలేదు. ఏపీ వరకే ఆయన రాజకీయ పదవులు ఉండేవి.కానీ ఇప్పుడు మనసు మార్చుకున్నారా అన్నట్లుగా ఆయన మాటలు ఉంటున్నాయి. ఎన్టీఆర్ నాణెం ఆవిష్కరణతో పాటు దొంగ ఓట్లపై ఈసీతో చర్చించేందుకు చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు. కానీ అంతర్గతంగా బీజేపీ నేతలతో చర్చలు జరిపారన్న విషయం మాత్రం స్పష్టమయింది. తాను బీజేపీతో అంతర్గతంగా ఏం చర్చిస్తున్నానో ఎవరికీ తెలియదని అన్నారు. సాధారణంగా చర్చలు జరిగితే రెండు పార్టీల మధ్య పొత్తు అనుకుంటారు. కానీ చంద్రబాబునాయుడు ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఇష్టాగోష్టిలో మాత్రం... అంతకు మించిన విషయాలు ఉండటమే కాదు..జాతీయ రాజకీయాలపై తన అభిప్రాయాలను నిర్మోహమాటంగా చెప్పారు. మోదీని సమర్థించారు. ఇండియా కూటమికి నాయకుడు లేరన్నారు. ఇండియా కూటమికి నాయకుడు లేరని.. దక్షిణాదిలోనూ కాంగ్రెస్ లేదని తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే కాంగ్రెస్ ఉందన్నారు చంద్రబాబు. అదే సమయంలో బీజేపీ పరిపాలనా సామర్థ్యాన్ని పొగిడారు. ప్రపంచంలో దేశానికి ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చారన్నారు. అంటే..



చంద్రబాబు ప్రతిపక్ష కూటమికి దూరంగా ఉంటామని సంకేతాలిచ్చారు. అదే సమయంలో బీజేపీకి దగ్గరే కానీ.. కూటమిలో చేరుతామని మాత్రం చెప్పడం లేదు. ఇక్కడ చంద్రబాబు ఇండియా కూటమి వైపు వెళ్లడం లేదన్న సంకేతాలను మాత్రం బీజేపీ హైకమాండ్ పంపారని అర్థమవుతుంది. అదే సమయంలో దేశంలో జరగాల్సిన మర్పుల గురించి కూడా మాట్లాడారు. ఇదే ఢిల్లీ రాజకీయవర్గాలను ఆశ్చర్య పరుస్తోంది. చంద్రబాబు జాతీయ రాజకీయాలకు వస్తారా అన్న సందేహాలు ఈ కారణంగానే వస్తున్నాయి అదే సమయంలో ఏపీ గురించి చంద్రబాబు చాలా మథనపడుతున్నారు. రాష్ట్రం పూర్తిగా సర్వనాశనం అయిపోయిందని పునర్ నిర్మించాల్సి ఉందని అంటున్నారు. అదే అనుకుంటే... టీడీపీ గెలిచినా ఆయన సీఎంగానే ఉంటారు కానీ.. జాతీయ రాజకీయల్లోకి వెళ్లలేరు. ఒక వేళ లోకేష్ సమర్థత నిరూపించుకున్నారు కాబట్టి ఆయనకు బ్యాటన్ అప్పగించేసి.. తాను ఢిల్లీ వెళతారా అన్నదానిపై స్పష్టత ఇప్పటికే రాకపోవచ్చు. నారా లోకేష్ మంత్రిగా మంచి పనితీరు కనబర్చారు. పరిశ్రమల్ని ఆకర్షించడంతో పాటు పంచాయతీ రాజ్ శాఖకు కేంద్రం నుంచి పెద్ద ఎత్తున అవార్డులు వచ్చేలా పని చేశారు. ఇప్పుడు పాదయాత్ర ద్వారా పార్టీ నేతలు ఊహించనంతగా మాస్ లీడర్ గా ఇమేజ్ తెచ్చుకుంటున్నారు. టీడీపీ విజయం సాధిస్తే.. ఆ గెలుపులో లోకేష్ పాదయాత్రకు మెజార్టీ వాటా ఉంటుందని చెప్పాల్సిన పని లేదు. చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాలన్న ఆలోచన ఇప్పటి వరకూ చేయలేదు. సంకీర్ణ యుగాల శకంలో.. ఓ సారి చంద్రబాబుకే ప్రధానమంత్రి పదవి తీసుకోమని కూటమి నేతలు ఆఫర్ ఇచ్చినా తిరస్కరించారు. టీడీపీ తరపున రాష్ట్రం కోసం జాతీయ రాజకీ?యలు చేశారు కానీ.. జాతీయ రాజకీయాల్లో పదవులు పొందాలని అనుకోలేదు. మరి వచ్చే ఎన్నికల తర్వాత ఏమైనా ఆలోచిస్తున్నారేమో తెలియదు కానీ.. ఆయన మాటలు మాత్రం హాట్ టాపిక్ అవుతున్నాయి

## విద్యార్థుల అందోళన

**విశాఖపట్నం**

విశాఖలో విద్యార్థులు ఆందోళనకు దిగా రు.ఏయూ పరిదిలో ఉన్న కళాశాలలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించాలని అదికారుల నిర్ణయాన్ని వ్యతి రేకిస్తూ ఛలో ఏయూకి ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది. దీంతో భారీగా తరలివచ్చిన విద్యార్థులు ఏయూ గేట్ వద్ద ధర్నాకు దిగారు. 50 శాతంపైగా సిలబస్ పూర్తి కాకుండానే విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తే నష్టపో యే ప్రమాదం ఉందని తెలిసినా అదికారులు ఆదేశాలు జారీ చెయ్యడంపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పరీక్షలను వాయిదా వెయ్యాలని డిమాండ్ చేశారు.

## రాఖీ పండగ ముందర విషాదం...
## అన్న మృతదేహానికి రాఖీ కట్టిన చెల్లెలు..



**పెద్దపల్లి**

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ధూళికట్టకి చెందిన చౌదరి కనకయ్యకు రాఖీ కట్టేందుకు చెల్లెలు ఇంటికి వచ్చింది. అప్పటిదాకా చెల్లెతో సంతోషంగా గడిపిన కనకయ్య.. ఒక్కసారిగా గుండెపోటుతో చనిపోయా డు.దీంతో ఆయన మృతదేహానికే సోదరి గౌర మ్మ రాఖీ కట్టి తన ప్రేమను చాటింది.ఇద్దరి మధ్య ఉన్న అను రాగాన్ని చూసినవా రంతా కన్నీటి పర్యంతమయ్యారు.

## టీడీపీ భేటీ..హాజరయిన ఎమ్మెల్యే నిమ్మల

**పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లైన్స్ క్లబ్లో నిర్వహించిన పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు నియోజకవర్గం క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ శిక్షణ సమావేశం సందర్భంగా రేపు రాబోయే రోజుల్లో ఎన్నికలకు దశ, దిశ నిర్దేశం చేసే విధంగా 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహాశక్తి లో ప్రతిరోజు కూడా ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు పనిచేస్తున్నటువంటి మహిళా సోదరీమణులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## దస్తావేజు లేఖకుల అందోళన

**నరసాపురం**

రిజిస్ట్రేషన్ శాఖ లో ప్రైమ్ 2.0 కొత్త సాఫ్ట్వేర్ అమలు లోకి రావడం తో ప్రజలు తో పాటు దస్తావెజు లేఖరులకు నష్టం జరుగుతుందని , ఈ విధానాన్ని నిరసిస్తూ లేఖరులు సంఘం పిలుపు మేరకు పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం లోను లేఖరులు పెన్ డౌన్ పాటించారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ పూర్వం నుంచి చలామణిలో ఉన్న స్టాంపు పేపర్లు ఇక ముందు కనిపించవన్నారు.వాటి స్థానంలో ప్రభుత్వం కొత్తగా ఈ- స్టాంపులను తీసుకొచ్చిందన్నారు. వీటి వినియోగంపై ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయన్నారు. అనుమతి పొందిన స్టాంపు వెండర్ల నుంచి కొనుగోలు చేసిన పత్రాలపై ఆస్తుల వివరాలు, క్రయ విక్రయదారులు పేర్లు నమోదు చేసి దస్త్రాలు తయారు చేసి రిజిస్ట్రేషన్లు చేయించుకునే వారన్నారు. ఆస్తులకు ఇవి ఆధారంగా ఉండేవన్నారు.వాటి స్థానంలో ప్రభుత్వం కొత్తగా ఈ-స్టాంపులను ప్రవేశ పెట్టిందన్నారు.కొత్త విధానాలు, ఆన్లైన్ సేవలంటూ చేస్తున్న ఇలాంటి మార్పులతో పెద్దగా సౌకర్యం కలగకపోగా ఇబ్బందులు తలెత్తే అవ కాశం ఉందన్నారు.ఈ విధానం సరైంది కాదంటూ దస్తావేజు లేఖరులు, సహాయకులు, స్టాంపు వెండర్లు ఆందోళన చేశారు. గురువారం కూడా పెన్ డౌన్ కొనసాగిస్తామన్నారు.

## గొట్టిపాళ్ల లో వైకాపా, టీడీపీ ఘర్షణ

**మాచర్ల**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ, టీడీపీ మధ్య ఘర్షణ ఉద్రిక్తతకు దారి తీసింది. వెల్దుర్తి మండలం గొట్టిపాళ్ల గ్రామంలో ఇరు పార్టీలకు చెందిన నేతల మధ్య మాటామాటా పెరిగింది. ఈ క్రమంలో ఓ వ్యక్తికి గాయాల య్యాయి. గ్రామంలో సత్తెమ్మ దేవతకు కొలుపులు సమర్పించే విషయంలో వివాదం రాజుకుంది. దీంతో ఇరువర్గాలు బాహాబాహీకి దిగారు. ఈ ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లుగా తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి వుంది.

# బెజవాడ వైసీపీ ఎంపీకి ఎస్సీ అభ్యర్థి..?

**విజయవాడ, ఆగస్టు 30:**

జయవాడ ఎంపీ స్థానంపై వైఎస్సార్సీపీ కొత్త స్ట్రాటజీ వర్కవుట్ చేస్తోంది. ఎవరూ ఊహించని వర్గం నుంచి అభ్యర్థిని నిలబెట్టబోతోంది. విజయవాడలో గెలవడం కంటే.. ఆ ఇంపాక్ట్ రాష్ట్రం మొత్తం చూపించాలనుకుంటోంది. వైఎస్ జగన్ స్వయంగా తీసుకున్న డెసిషెన్ ఏంటంటే.. ? విజయవాడకు ఎస్సీ అభ్యర్థి కోసం వెతుకుతోంది. మీరు చదువుతోంది నిజమే. రాష్ట్ర వ్యాప్తంగా పొలిటికల్ వైబ్రేషన్స్ ఉండే విజయవాడలో.. అదీ జనరల్ సీట్లో ఎస్సీ అభ్యర్థిని పెట్టబోతున్నారు. అందుకు "సరైన అభ్యర్థి" కోసం అన్వేషణ కూడా మొదలైపోయింది. విజయవాడ అంటే చాలా డిమాండ్ ఉన్న సీటు. పెద్ద పెద్ద వ్యక్తులెందరో అక్కడ నుంచి పోటీ చేయాలని తహతహలాడే సీటు. సీటును వెతుక్కుంటూ... అభ్యర్థులు క్యూ కట్టే పరిస్థితి ఉన్న చోట.. అభ్యర్థుని వెతకడానికి అన్వేషణ చేయడమేంటనే సందేహం రావొచ్చు. కానీ జగన్ లెక్కలు ఆయనకుంటాయ్ కదా.. విజయవాడ- ఆంధ్రప్రదేశ్ రాజధాని ఉన్న ప్రాంతం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు జాతీయ స్థాయిలో కూడా అది పొలిటికల్ పిన్ పాయింట్. 1950 లనుంచే కీలక రాజకీయ సమావేశాలకు, మలుపులకు కేంద్రం. ఈ నియోజకవర్గం నుంచి హరీంద్రనాథ్ చటోపాధ్యాయ వంటి పండితులు, కేఎల్ రావు వంటి విఖ్యాత ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహించారు. కేంద్ర మంత్రులుగా వ్యవహరించారు. అయితే 1980ల నుంచి ఈ నియోజకవర్గంలో ఓ సామాజికవర్గ ప్రాతినిధ్యంలోకి వెళ్లిపోయింది. విజయవాడ అంటేనే కమ్మ సీటు అని 40 ఏళ్లుగా అనధికారికంగా డిసైడ్ అయిపోయింది. 1980లో చెన్నుపాటి విద్య ఇక్కడ గెలుపొందారు. ఆవిడ కమ్మ వ్యక్తిని వివాహం చేసుకున్న బ్రాహ్మిన్. అయితే ఆ కుటుంబం కులాన్ని త్యజించింది కాబట్టి ఆవిడను మినహాయించినా.. ఆ తర్వాత అక్కడ పోటీ చేసిన ప్రధాన వ్యక్తులు, గెలుపొందిన వారు కూడా కమ్మనే. 1984లో వడ్డే శోభనాద్రీశ్వరరావు చెన్నుపాటి విద్యపై, 89లో ఆవిడ వడ్డేపై, 1991లో వడ్డే శోభనాద్రీశ్వరరావు విద్యపై, 1996లో పర్వతనేని ఉపేంద్ర- వడ్డే పై, 1998లోఉపేంద్ర దాసరి జై రమేష్‌పై, 1999లో గద్దే రామ్మోహన్ ఉపేంద్రపై, 2004లో లగడపాటి రాజగోపాల్ అశ్వనీదత్ పై, 2009లో వల్లభనేని వంశీపై, 2014లో కేశినేని శ్రీనివాస్ (నాని) కోనేరు ప్రసాద్ పై , 2019లో పొట్లూరి ప్రసాద్‌పై గెలుపొందారు. నలభై ఏళ్లుగా చూసుకుంటే.. గెలుపొందిన వారు.. వారిపై ఓడిన వారూ కూడా కమ్మ అభ్యర్థులే. మొదట్లో తెలుగుదేశం- కాంగ్రెస్ ఆ తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ వచ్చినా కూడా ఈ కాస్ట్ ఈక్వేషన్ లో మాత్రం మార్పు రాలేదు. అందుకే విజయవాడ ఎంపీ సీటు కమ్మ అని ఒక అనధికార డిక్లరేషన్. అందుకు కారణం కూడా ఉంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో విజయవాడతో కూడిన పశ్చిమ కృష్ణలో కమ్మ, బందరుతో కూడిన తూర్పు కృష్ణలో కాపు జనాభా, రాజకీయ ప్రాబల్యం ఎక్కువ. కాబట్టి ఈసీట్లను ఆ కులాలకే కేటాయించేవారు. బందరులో మార్పులు జరిగాయి కానీ.. విజయవాడ మాత్రం 40ఏళ్లుగా అదే కొనసాగుతోంది. అలాంటి ఆనవాయితీకి జగన్ బ్రేక్ వేయబోతున్నారు. ఇక్కడ జగన్ లెక్కలు చాలా క్లియర్. వంశీ, కొడాలి నాని వంటి వాళ్లు పోటీ చేస్తున్న బందరు పార్లమెంట్ సంగతేంటో కానీ.. విజయవాడ పార్లమెంట్ పరిధిలో కమ్మ కులం ఈ సారి జగన్ వెంట నిలవదు అనే అభిప్రాయం ఉంది. తెలుగుదేశం- వైసీపీ ఇద్దరు కమ్మ అభ్యర్థులనే పెడితే కచ్చితంగా ప్రయోజనం తెలుగుదేశానికే ఉంటుంది. అలాంటప్పుడు ఇక్కడ ఒక ఎస్సీని నిలబెడితే... ఒక జనరల్ స్థానంలో రిజర్వ్‌డ్ అభ్యర్థిని నిలబెట్టిన క్రెడిట్ వైసీపీకి వస్తుంది. అంతేకాదు. ఇందులో ఇంకో లెక్క కూడా ఉంది. విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఎస్సీ జనాభా ఎక్కువ. నందిగామ, తిరువూరు రిజర్వ్‌డ్ సీట్లు రెండు ఉన్నాయి. జగ్గయ్యపేటలో కూడా ఎస్సీ పాపులేషన్ ఎక్కువ. జగన్ సొంతంగా చేయించుకున్న సర్వేల్లో విజయవాడ నగరంలోలో ఎస్సీ జనాభా చాలా ఎక్కువగా ఉన్నట్లు తేలింది. అంతే కాదు. విజయవాడను ఆనుకుని ఉన్న పామర్రు కూడా ఎస్సీ నియోజకవర్గం. అన్నిచోట్ల మాదిగ కమ్యూనిటీ ఎక్కువగా ఉంది. మిగిలిన చోట్ల అయితే మాల కమ్యూనిటీతో పోటీ ఉంటుంది. విజయవాడలో మాదిగలకు ఇవ్వడానికి అలాంటి పోటీ లేదు. ఒక జనరల్ స్థానంలో ఎస్సీని నిలబెట్టామని రాష్ట్రం మొత్తం ప్రచారం చేయొచ్చు. పార్లమెంట్ స్థానంలో పోటీ కష్టంగా ఉన్నా.. పార్లమెంట్ అభ్యర్థి మీద ఉండే సానుకూలతతో ఎస్సీలు అసెంబ్లీ అభ్యర్థులకు కూడా ఓట్లు వేయొచ్చు. ఎక్కడైనా తక్కువ మార్జిన్‌తో సీట్లు కోల్పోయే పరిస్థితి ఉంటే ఇది ఉపయోగపడుతోంది. ఎస్సీ జనాభా అంతా కన్సాలిడేట్ అయితే ఎంపీ సీటు కూడా రావొచ్చు. ఇవన్నీ ఆలోచించే నిర్ణయం తీసుకున్నారు. ఇక విజయవాడలో భారీ అంబేద్కర్ విగ్రహం నిర్మాణం అవుతోంది. 125 అడుగుల ఈ విగ్రహ నిర్మాణం త్వరలోనే పూర్తయ్యే అవకాశం ఉంది. దానిని పూర్తి చేసి విజయవాడ కేంద్రంగానే ఎస్సీ అభ్యర్థిని అనౌన్స్ చేసి ఆ క్రెడిట్ సాధించాలన్నది వైఎస్సార్సీపీ వ్యూహం. సోషల్ ఇంజనీరింగ్ లో జగన్ లెక్కలు ఎలా ఉంటాయో.. 2019లో అందరికీ అర్థం అయింది. పూర్తిగా రెడ్డి డామినేషన్ ఉన్న అనంతపురం వంటి చోట కూడా బీసీ అభ్యర్థులను ఎంపీలుగా నిలబెట్టారు. దీనిపై ఎంత ఒత్తిడి వచ్చినా వెనుకడుగువేయలేదు. అనంతపురం జిల్లాలో కురబ, బోయ లకు అవకాశం ఇచ్చారు. కేవలం సామాజిక వర్గం దన్ను ఉందనే కారణంగానే కొందరి మంత్రులపై ఆరోపణలు వచ్చినా కొనసాగించారు. నగర పాలక, మనిసిపాలిటీ ఎన్నికల్లో జిల్లా నాయకత్వం ఊహించని అభ్యర్థులను మేయర్లుగా, ఛైర్మన్లుగా ప్రకటించారు. విజయవాడ, విశాఖ మేయర్లు ఎవరన్నది చివరి నిమిషం వరకూ అక్కడ ముఖ్య నేతలకు కూడా తెలియలేదు అంటే.. జగన్ ఎంత కాలిక్యులేటెడ్‌గా వర్క్ చేశారో అర్థం చేసుకోవాలి. అనంతపురంలో జనరల్ స్థానాల్లో ముస్లింలకు, బీసీలకు, చైర్మన్ సీట్లు ఇచ్చారు. ఇప్పుడు కూడా అదే స్ట్రాటజీని ఫాలో అవుతున్నారు. పార్టీ అధినేత సూచనల మేరకు వైఎస్సార్సీపీ ముఖ్యులు.. అభ్యర్థి కోసం చూస్తున్నారు. నాన్ పొలిటికల్ అభ్యర్థి అయితే బాగుంటుదనే ఆలోచనలో ఉన్నారు. అందుకోసం ఐఏఎస్, ఐపీఎస్‌లు, లేదా ఇతర ఉన్నతాధికారుల్లో మాదిగ సామాజికవర్గం వ్యక్తుల కోసం పరిశీలన చేస్తున్నట్లుగా సమాచారం. డొక్కా మాణిక్య వరప్రసాద్ ను కూడా ఆప్షన్‌గా పరిశీలిస్తున్నప్పటికీ ఆయన ఎంత వరకూ ఒప్పుకుంటారో అన్న అనుమానం ఉంది. ప్రస్తుతానికైతే.. అధికారుల కోసం వేట సాగిస్తున్నారు.

# రసవత్తరంగా దుబ్బాక నియోజకవర్గం

**మెదక్, ఆగస్టు 30:**

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని అన్ని పార్టీల లీడర్ల్ అలెర్ట్ అయ్యారు. ఈ మేరకు ఇప్పటి నుండే ఓటర్లను ప్రసన్నం చేసుకొనే పనిలో బిజీగా ఉన్నారు. తెలంగాణలోని మూడు ప్రధాన పార్టీలకు చెందిన లీడర్లు దుబ్బాక నియోజకవర్గ పరిధిలో నిత్యం ఏదో ఒక కార్యక్రమంతో ఎక్కువగా ప్రజల్లో ఉండే ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తోంది. ఎలాగైన వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పావులు కదుపుతున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ. ఒకప్పుడు దుబ్బాక నియోజకవర్గం పేరు కొంత మందికే తెలుసు.. కానీ అక్కడ జరిగిన ఉపఎన్నిక తర్వాత రెండు రాష్ట్రాల్లోని ప్రజల దృష్టిని ఆకర్షించింది దుబ్బాక నియోజకవర్గం.. అందుకే ఈ నియోజకవర్గంలో మళ్ళీ గెలవడానికి ప్రధాన పార్టీలు అన్నీ ఉవ్విళ్లూరుతున్నాయి. అందుకు తగ్గట్టుగానే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి మూడు ప్రధానమైన పార్టీలు. దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఇప్పటి నుండే తమ వ్యూహాలను అమలు చేస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలోపడ్డారు. ప్రస్తుతం దుబ్బాకలో రాజకీయం రసవతరంగా మారి త్రిముఖ పోటీ నడుస్తుండడంతో ఎన్నికలకు ఇంకా మూడు నెలల సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచే నియోజకవర్గంలో అధికారం కోసం పావులు కలుపుతున్నారు. ఇక బిఆర్ఎస్ పార్టీ నుండి దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డిని అధిష్టానం ప్రకటించడంతో నియోజకవర్గంలో రాజకీయం వాడివేడిగా కొనసాగుతుంది. కొత్త ప్రభాకర్ రెడ్డి గత కొన్ని నెలలుగా నియోజకవర్గ వ్యాప్తంగా తిరుగుతూ చిన్న చితక సమస్యలను తీరుస్తూ, ఎప్పుడు ప్రజల మధ్యనే ఉంటున్నారు. అంతేకాకుండా పక్క పార్టీల నుండి తమ పార్టీలోకి యువతను పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకునేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. చాలా రోజులుగా దుబ్బాక ఎమ్మెల్యే కావాలన్న తన కలను ఈ ఎన్నికల్లో తీర్చుకోవడానికి తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారని రాజకీయ వర్గాల చర్చ. మొన్నటికి మొన్న యువతీ యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్,హెల్మెట్‌ను అందించారు ఎంపీ కొత్త ప్రభకర్ రెడ్డి. ఖచ్చితంగా ఈ సారి దుబ్బాక ఎమ్మెల్యే సీటును కైవసం చేసుకునేందుకు కార్యకర్తలతో ఎన్నికల సమయంలో ఎలా ముందు కెళ్లాలనే విషయాలను చర్చించుకుంటూ ఎప్పటి కప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ ముందుకెళ్తున్నారు.

# బీడుగా మారుతున్న భూములు

**నల్గొండ, ఆగస్టు 30:**

వర్షాభావ పరిస్థితుల కారణంగా కృష్ణానది పరీవాహక ప్రాంతంలోని దాదాపు ఆరు లక్షల ఎకరాల భూమి బీడుగా మారింది. నాగార్జున సాగర్ ఎడమ కాల్వ కింద ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆరు లక్షల ఎకరాల ఆయకట్టు పరిస్థితి ప్రశ్నార్థకం అయింది. ఎడమ కాల్వ కింద మొత్తం 6 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో 3.5 లక్షల ఎకరాలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 2.5 లక్షల ఎకరాలు సాగు అవుతోంది. బోర్లు, బావుల కింద మరో 50 వేల ఎకరాల్లో వరి వేశారు. సాగర్ నీటిపైనే ఆధారపడిన ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు కింద పంటలు సాగయ్యాయి. నదిలో కనీస స్థాయి ప్రవాహం కూడా లేకపోవడంతో సాగర్ ఎడమ కాల్వ కింద ఉన్న పొలాలు బీడు భూములుగా మారిపోయాయి. ఎడమ కాల్వ పరిధిలో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బోర్లు సైతం వట్టిపోతున్నాయి. తెలంగాణలో అత్యధికంగా బోర్లు, బావుల కింద సుమారు 6 లక్షల ఎకరాలను ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగు చేస్తున్నారు. వీటి కింద వేసి పంటలు వర్షాలు లేక ఎండిపోతున్నాయి. నెల రోజుల క్రితం వేసిన వరి ఎర్రగా మారుతోంది. నారు మడులు కూడా ఎండిపోయాయి. ఎడమ కాల్వ మొదటి జోన్ లో ఉన్న నాగార్జున సాగర్, హుజూర్ నగర్ నియోజక వర్గాల్లోని చాలా మండలాల్లో పంటలు అన్నీ ఎండిపోతున్నాయి. సాగర్ లో అందుబాటులో ఉన్న నీరు విడుదల చేస్తే పంటలు దక్కుతాయని రైతులు చెబుతున్నారు. నీరు విడుదల చేయాలంటూ ఆయుకట్టు పరిధిలోని నేరేడు చర్ల, హుజూర్ నగర్ మండలాల్లో రైతులు రాస్తారోకో చేశారు. పెద్ద ఎత్తున వర్షాలు పడినా, ప్రాజెక్టులన్నీ నిండుకుండల్లా మారినా.. ఆ ప్రాంతంలో మాత్రం పంట పొలాలకు సాగు నీరు అందడం లేదు. కారణంగా పంట భూములన్నీ బీటలు వారాయి. అది చూసిన రైతులకు ఏం చేయాలో తెలియక కన్నీరు పెడుతున్నారు. వ్యవసాయాన్నే నమ్ముకుని జీవిస్తున్న తాము ఏం చేయాలా అంటూ తలలు పట్టుకుంటున్నారు. పంట పొలాల వద్దకు వెళ్లి నెర్రలు వారిని భూమిలో కూర్చొని తల్లడిల్లిపోతున్నారు. బతకడం కంటే చావడమే నయం అని అంటున్నారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం మల్లవరంలో సుమారు 1300 ఎకరాల విస్తీర్ణంలో గల ఆడ్ ఆర్ బీ చెరువు ద్వారా గొల్లప్రోలు, తొండంగి, కొత్తపల్లి మండాల పరిధిలో పది గ్రామాల్లో ఉన్న సుమారు 20 వేల ఎకరాలు ఆయకట్టుకు సాగు నీరు అందుతుంది. ఈ చెరువుపై ఆధారపడే అక్కడి ప్రజలు పంటలు సాగు చేస్తుంటారు. సాధారణంగా జూన్, జులై నెలలలో కురిసే వర్షాలతో పాటు పీబీసీ ద్వారా వచ్చే గోదావరి నీటితో చెరువులోకి సాగునీరు అందుతుంది. ఈ ఏడాది వర్షాలు ఆలస్యంగా కురవడం, రెండు వారాల క్రితం కురిసిన భారీ వర్షాలతో ఏకే, ఏపీ మల్లవరం గ్రామాల్లోని రైతులు తమ పొలాలను దమ్ము చేసుకుని వెదజల్లు పద్ధతిలో వరిసాగును చేపట్టారు. రెండు వారాల వరకూ వర్షం ద్వారా లభించిన తడి సరిపోయింది.

# త్వరలో మెగా డీఎస్సీ...

**తిరుపతి, ఆగస్టు 30:**

ప్రతి ఏడాది జనవరి ఒకటిన జాబ్ క్యాలెండర్.. అధికారంలోకి రాగానే ముందుగా మెగా డీఎస్సీ.. సీఎంగా ప్రమాణ స్వీకారం చేయగానే రెండున్నర లక్షల ఉద్యోగాలు.. ఇస్తామని హామీలు ఇచ్చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు గంపెడాశలతో ఎదురు చూస్తున్నారు. నోటిఫికేషన్లు విడుదల చేయకపోతారా? తమకి ఉద్యోగాలు రాకపోతాయా అని నిరీక్షిస్తున్నారు. లక్షల మంది నిరుద్యోగులు కోచింగ్ సెంటర్ల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతున్నారు. గ్రూప్ 1 నుండి వీఆర్ఏల వరకూ.. వైద్య విభాగం నుండి పోలీసు కానిస్టేబుళ్లు, ఎస్ఐ పోస్టుల వరకూ ఉద్యోగాల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. ఏ ఏడాదికి ఆ ఏడాది పోస్టులు భర్తీ చేస్తామని జగన్ ఇచ్చిన హామీతో నాలుగేళ్లుగా నిరుద్యోగుల జీవితం పుస్తకాలకే పరిమితమైంది. జగన్ హామీలు ఇవ్వడం మాత్రమే కాదు.. ఎన్నికల ప్రచార చిత్రాలలో కూడా ఇదే జొప్పించి ప్రజలను మభ్యపెట్టారు. జగనన్న వస్తాడు.. మాకు ఉద్యోగాలొస్తాయని పదుల కొద్దీ ప్రచార చిత్రాలు నిరుద్యోగుల మీదకి వదిలారు. ఇప్పటికీ యూట్యూబ్ ఓపెన్ చేస్తే ఇవి మన కళ్ళకి కనిపిస్తాయి. కానీ, నాలుగేళ్లలో వచ్చింది వాలంటీర్ ఉద్యోగాలు.. గ్రామ సచివాలయంలో పోస్టులు. అది కూడా వైసీపీ కార్యకర్తలకేనని వాళ్ళే చెప్పుకుంటున్నారు. మెగా డీఎస్సీ అని జగన్ మోహన్ రెడ్డి చెప్పి నాలుగున్నరేళు అయింది. నాలుగేళ్ళ అధికారాన్ని కూడా అనుభవించారు. కానీ, ఒక్క ఏడాది కూడా జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదు. ఓ సారి జాబ్ క్యాలెండ్ ప్రకటించినా అందులో గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాలు 50కి మించలేదు. అదేమంటే ఓ సారి అనుమతి ఇవ్వలేదంటారు.. మరోసారి జీవో ఇస్తున్నాం అంటారు.. మరోసారి ఏపీపీఎస్సీ రూల్స్ మేరకే చేస్తున్నామని సెలవిస్తున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో మూడు సార్లు డీఎస్సీ ప్రకటిస్తే ఇప్పుడు జగన్ నాలుగేళ్ళలో ఒక్కటంటే ఒక్కసారి మాత్రమే డీఎస్సీ ప్రకటించారు. అందులో కూడా యాభై లోపే చెప్పుకోదగ్గ ఉద్యోగాలున్నాయి. అయితే ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి సర్కార్ ఓ జిత్తుల మారి ఎత్తుకు సిద్ధమవుతున్నట్లు నిరుద్యోగ వర్గాలలో చర్చ మొదలైంది. త్వరలోనే ప్రభుత్వం భారీ స్థాయిలో డీఎస్సీ ప్రకటించేందుకు సిద్ధమవుతున్నట్లు చెప్తున్నారు. ఏపీలో ఎన్నికలకు ఏడెనిమిది నెలల సమయం మాత్రమే ఉంది. ఈలోగా ఎన్నికల షెడ్యూల్ ఖరారైతే ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలు, నియామకాలు ఉండవు. ఈ విషయం ప్రభుత్వ పెద్దలకు, ఉన్నతాధికారులకు తెలియనిదేమీ కాదు. అయినా.. డీఎస్సీ ప్రకటించి మరోసారి నిరుద్యోగులను దగా చేసేందుకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తుంది. తాజాగా ప్రభుత్వం కొన్ని గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాలకు అనుమతి ఇచ్చింది. ఈ పోస్టులను భర్తీ చేయాలని ఏపీపీఎస్సీకి జీవో ఇవ్వాలి. అక్కడ మళ్ళీ చాలా ప్రక్రియలు పూర్తి చేయాల్సి ఉంటుంది. నిజంగా భర్తీ చేయాలనుకుంటే ఈ పని ఎప్పుడో చేసేవారు. కానీ, ఇన్నాళ్లూ లేనిది ఇప్పుడే ఎన్నికలకు ముందు ఎందుకు చేస్తున్నారో తెలియనిదేమీ కాదు. ఏపీపీఎస్సీ భర్తీ చేసినా చేయకపోయినా ముందు మేము ప్రకటించామని చెప్పుకోవడమే ప్రభుత్వానికి కావాల్సింది. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం అదే పనిలో ఉన్నట్లు కనిపిస్తున్నది. అలాంటి వారిని ఎన్నికలకు ముందు ఈ ప్రభుత్వం ఉత్తుత్తి జీవోలతో మోసం చేసేందుకు సిద్ధమైనట్లు కనిపిస్తుంది.

# మద్యం మత్తులో వివేకానంద విగ్రహం ధ్వంసం


**శ్రీకాకుళం**

ఒక యువకుడు మద్యం మత్తులో స్వామి వివేకానంద విగ్రహాన్ని బూతులు తిడుతూ ధ్వంసం చేసాడు. అయితే ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విగ్రహాన్ని ధ్వంసం చేసిన విషయం బయటకు తెలియకుండా గోప్యంగా ఉంచారు. ఘటన వీడియో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ యువకుడు మద్యం మత్తులో స్వామి వివేకానంద విగ్రహాన్ని కర్రతో కొట్టి, ఉమ్మేస్తూ బూతులు తిడుతూ దాడి చేసాడు. శ్రీకాకుళం - పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ధ్వంసం చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. విగ్రహాన్ని ఎవరికీ కనబడకుండా దాచేసిన అంశం. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వీడియో వైరల్ కావడంతో జనసేన నాయకులు దాచేసిన విగ్రహాన్ని వెలికి తీసి అల్లరి మూకల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. .

# భారీగా దొరికిన నకిలీ సర్టిఫికెట్లు

**హైదరాబాద్, ఆగస్టు 30**

హైదరాబాద్ ఓల్డ్ సిటీ కేంద్రంగా వివిధ యూనివర్సిటీ లు, కాలేజీలకు చెందిన ఫేక్ సర్టిఫికెట్లను అమ్ముతున్న ముగ్గురు ముఠా సభ్యులను సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వీరి వద్ద నుండి దేశంలోని వివిధ యూనివర్సిటీలకు చెందిన 467నకిలీ సర్టిఫికెట్లు 2లాప్ టాప్ లు, 40 సెల్ ఫోన్లు, 8 సిమ్ కార్డులు ,100 పేజీల విద్యార్థుల డేటా, మారుతి ఆల్టో కారుతో పాటు ఓపెన్ ప్లాట్ డాక్యుమెంట్లు,12వేల నగదు స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గుంటూరు జిల్లాకి చెందిన నాగార్జున కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్ వలస వచ్చాడు. దిల్‌సుఖ్‌నగర్‌లో నివసిస్తూ అర్జున్ అకాడమీ నెలకొల్పాడు. గోపి రెడ్డి జ్యోతి ని మేనేజర్



గా నియమించాడు. నరేష్ గౌడ్ అనే వ్యక్తిని మధ్యవర్తిగా ఏర్పరచుకొని నాగార్జున అకాడమీ పేరుతో ఓపెన్ స్కూల్, ఓపెన్ కాలేజి, ఓపెన్ యూనివర్సిటీ చేయాలనుకునే వారికి తరగతులు నిర్వహిస్తున్నారు.2019 లో గుంటూరుకి చెందిన జ్యోతి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని ప్లాన్ వివరించింది. అందుకోసం నకిలీ సెర్టిఫికట్ తయారీ చేసి అమ్మకాలు చేపడతామని నాగార్జునకి తెలిపింది. నకిలీ సెర్టిఫికట్ల తయారీ కోసం పశ్చిమ బెంగాల్‌కి చెందిన అరవింద్, చిన్నయ్య బిస్వాస్ సహకారం కోరింది. ఇద్దరు కలిసి నల్లకుంట కి చెందిన నరేష్ ని జత కలుపుకొని ఓపెన్ డిగ్రీ కళాశాలని యధావిధిగా నడిపిస్తున్నారు. నకిలీ సెర్టిఫికట్లు కావాలనుకున్న వారిని గుర్తించి తమ వద్దకు తీసుకువస్తే కమిషన్ ఇస్తామని చెప్పారు. అదే సమయంలో టెలీ కాలర్ లను ఏర్పాటు చేసి ఓపెన్ డిగ్రీ కోసం ప్రయత్నాలు చేసే వారిని గుర్తించేవారు. ఈ కేటుగాళ్లు వారికి మాయమాటలు చెప్పేవారు. పరీక్షలు రాయకున్నా దేశ వ్యాప్తంగా ఉన్న సుమారు 24 యూనివర్శిటీలలో డిగ్రీ పాసైనట్లు సెర్టిఫికట్‌లు అందిస్తామని నమ్మించేవారు. యువకుల అవసరాన్ని బట్టి డబులు డిమాండ్ చేస్తూ సంపాదిస్తున్నారు. విశ్వసనీయ సమాచారంతో మీర్ చౌక్ పోలీసులు, సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి ఫేక్ సర్టిఫికెట్లు, ఫోన్లు, నగదు, ఓపెన్ ఫ్లాట్ డాక్యుమెంట్స్ ఓ కార్ సీజ్ చేసి, నిందితులను అరెస్ట్ చేశారు. వారిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. ఈ కేసుపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# రాజ్ భవన్ లో రక్షాబంధన్ వేడుకలు

**సైనికులకు రాఖీ కట్టిన గవర్నర్ తమిళసై సౌందరరాజన్**

**హైదరాబాద్**

రాజ్ భవన్ లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ సైనికులకు రాఖీ కట్టారు. రక్షా బంధన్ వేడుకల్లో 35 మంది సైనికులు, 25 విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. గవర్నర్ తమిళసై మాట్లాడుతూ తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం. రాజభవన్ అనేక చరిత్రలను సృష్టిస్తుంది. ఈ రోజు రక్షాబంధన్ ను చంద్రుడి మీద కూడా జరుపుకుంటున్నాం. చంద్రుడితో పాటు సూర్యుణ్ణి కూడా మనం చేరుకోబోతున్నాం. మన దేశంలో ఎన్ని విభిన్నతలు ఉన్నా... మనమంతా ఒకటే అనే బంధము ఉందని అన్నారు. సోదరసోదరీ బంధం చాలా అద్భుతమైనది. సైనికుల సేవలకు మనం ఎంతో రుణపడి ఉన్నాం. వారి వల్లే మనం సురక్షితంగా ఉన్నామనే సంకేతాన్ని పంపడానికీ ' రాఖీ ఫర్ సోల్డర్స్' నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ ప్రజలతో ఎంతో అనుబంధం ఉంది. తెలంగాణ ప్రజల సోదరిగా అందరికి రక్షబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజల సోదరి రాజ్ భవన్ లో ఉందని అన్నారు. తరువాత సైనిక దళాల అధికారులకు రాఖీ కట్టారు.

# కశ్మీర్ ద్రాక్షకు ఫుల్ డిమాండ్

**శ్రీనగర్, ఆగస్టు 30:**



శ్మీర్ అనగానే ముందుగా గుర్తొచ్చేది అక్కడ పర్యాటక ప్రాంతాలు. అలాగే కశ్మీర్ యాపిల్స్ కు కూడా అంతే ఫేమస్. తెల్లని మంచు, యాపిల్ తోటలతో కశ్మీర్ ఎంతో అందంగా, ఆకర్షణీయంగా ఉంటుంది. అతి తక్కువ ఉష్ణోగ్రతల వల్ల ఈ ప్రాంతంలో కొన్ని రకాల పండ్లు చాలా బాగా దిగుబడిని ఇస్తాయి. అయితే ఒకవైపు యాపిల్ పండ్ల సాగు, దిగుబడి పడిపోయినట్లు స్థానిక అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడి రైతులు యాపిల్ ను కాకుండా ద్రాక్ష పంటపై దృష్టి సారించారు. అరుదైన రకానికి చెందిన ద్రాక్షను పండిస్తున్నారు. ఈ ద్రాక్ష రకం సాధారణ రకానికి కంటే నాలుగైదు రెట్లు ఎక్కువ పరిమాణంలో ఉంటుండటం, మంచి రుచి కలిగి ఉండటంతో వీటికి మంచి డిమాండ్ ఏర్పడింది.కశ్మీర్ లోని గందర్ బాల్ జిల్లాలో రెపోరా అనే గ్రామం ఇప్పుడు ఈ అరుదైన ద్రాక్ష పంటకు ప్రసిద్ధి చెందింది. మారుమూల ఉన్న ఈ కుగ్రామంలో పండుతున్న ద్రాక్షకు అంతర్జాతీయ మార్కెట్ లో మంచి డిమాండ్ నెలకొంది. గిరాకీ ఎక్కువగా ఉండటంతో ఈ ద్రాక్ష అమ్మకాలు జోరందుకున్నాయి. అత్యుత్తమ నాణ్యతతో పండుతున్న రెపోరా ద్రాక్ష రైతులకు కాసుల వర్షం కురిపిస్తోంది.సాధారణ ద్రాక్ష చిన్న సైజులో ఉంటాయి. అలాగే రుచిలోనూ సాధారణంగానే ఉంటాయి. అయితే అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఉత్తమ నాణ్యత కలిగిన ద్రాక్ష బరువు 4 నుంచి 5 గ్రాములు ఉండాలి. అయితే రెపోరా గ్రామంలో పండుతున్న ద్రాక్ష బరువు ఏకంగా 12 నుంచి 14 గ్రాముల పరిమాణంలో ఉంటోంది. అంతర్జాతీయ పరిణామాలకు మించి ఉత్తమ నాణ్యతతో ఈ ద్రాక్ష పండ్లు పెరుగుతుండటం, రుచి కూడా బాగుండటంతో అంతర్జాతీయ మార్కెట్ లో వీటికి మంచి గిరాకీ, గుర్తింపు ఏర్పడింది. అత్యుత్తమ నాణ్యతతో పండుతున్న రెపోరా ద్రాక్ష రైతులకు కాసుల వర్షం కురిపిస్తోంది. సాధారణంగా ఇటలీలో సీజన్ తో సంబంధం లేకుండా ద్రాక్ష దిగుబడి వస్తుంది. ఇప్పుడు కశ్మీర్ లోనూ ఈ రెపోరా ద్రాక్ష సీజన్ తో సంబంధం లేకుండా అన్ని కాలాల్లోనూ లభిస్తోంది.రెపోరా గ్రామంలో సాహిబీ, అబ్బారీ, హుస్సేనీ అనే మూడు రకాల ద్రాక్ష పండుతోంది. ప్రతి ఏడాది జులై నుంచి సెప్టెంబర్ వరకు దిగుబడి ఉంటుంది. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు కరవక పోవడం వల్ల నెల రోజుల పాటు ద్రాక్ష సాగు ఆలస్యం అయింది. అయినప్పటికీ ప్రస్తుతం మాత్రం దిగుబడి సమృద్ధిగా ఉంది. ప్రపంచ ప్రమాణాలకు మించి నాణ్యమైన పండ్ల పండుతుండటంతో ఇక్కడ ద్రాక్షకు గణనీయమైన డిమాండ్ ఉంటోంది. దీంతో సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతున్నట్లు స్థానిక అధికారులు చెబుతున్నారు. ఈ అరుదైన సాహిబీ, హుస్సేనీ, అబ్బారీ ద్రాక్షలు ప్రస్తుతం 500 హెక్టార్లలో సాగు అవుతోంది. మొత్తం 2 వేల 200 మెట్రిక్ టన్నుల ద్రాక్ష ఉత్పత్తి అవుతోంది. గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరిగిపోయి.. అన్ని రకాల పంటలు దెబ్బతింటున్నాయి. రెపోరోలో కూడా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. అయితే ఈ పెరుగుతున్న ఉష్ణోగ్రతలే ద్రాక్ష రైతులకు కలిసి వస్తున్నాయి. ఎప్పుడూ హిమపాతంతో చలిగా ఉండే కశ్మీర్ లో కొన్ని సంవత్సరాలుగా ఉష్ణోగ్రతతలు పెరుగుతుండటం వల్ల ఉద్యాన పంటలకు అనువుగా మారుతోంది. ప్రస్తుతం కశ్మీర్ లో నెలకొన్న వాతావరణం ద్రాక్ష తోటలకు చాలా అనువుగా ఉంటున్నట్లు ఉద్యాన వన శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## కేంద్రం స్పందించే వరకు నా పోరాటం ఆగదు

**విశాఖపట్నం**



స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ విశాఖలో చేపట్టిన నిరవధిక దీక్ష రెండో రోజుకు చేరుకుంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేసే వరకు దీక్ష కొనసాగిస్తానని కేఏ పాల్ చెప్పారు. పాల్ మాట్లాడుతూ విశాఖ ప్రజల నుంచి గట్టి మద్దతు లభిస్తోందని అన్నారు. కేంద్రం నుంచి కూడా అతి త్వరలోనే శుభవార్త ఉంటుందని కేఏ పాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. తన దీక్ష విరమించుకోవాలని ఇప్పటికే పలువురు మంత్రులు తనతో ఫోన్లో సంభాషించినట్టు వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంలో సత్వర న్యాయం జరగాలంటే ఆంధ్రప్రదేశ్లోని ఎంపీలు, ఎమ్మెల్యేలు అంతా రాజీనామా చేయాలని పాల్ సూచించారు. ప్రజాప్రతినిధులు తమ పదవులకు రాజీనామాలు చేసినప్పుడే కేంద్రం వెంటనే చర్యలు తీసుకుంటుందన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేస్తామని కేంద్రం అధికారికంగా ప్రకటించే వరకు దీక్ష కొనసాగిస్తానని కేఏ పాల్ తేల్చి చెప్పిన కొన్ని నిమిషాల్లో పోలీసులు దీక్ష ను భగ్నం చేశారు. పోలీసులు పాల్ మధ్య కాసేపు హైడ్రామా నడిచింది.

## మహిళ అనుమానాస్పద మృతి

**తిరుపతి**



మహిళఅనుమానస్పదస్థితి లో మృతి చెందింది. తిరుపతి ఈస్ట్ పోలీసులు పరిధిలోని కొర్లకుంట లో ఘటన జరిగింది. మృతురాలు చిన్ని అలియాస్ పుష్ప( 37 గా పోలీసులు గుర్తించారు. పుష్ప భర్త గుణశేఖర్ మూడు సంవత్సరాల క్రితం కరోనాతో మృతి చెందారు. కొర్లగుంటలో ఒంటరిగా ఉన్న పుష్ప చంద్రగిరి మండలం నరసింగాపురం కు చెందిన దిలీప్ తో సహజీవనం చేస్తున్నట్లు సమాచారం. తమిళనాడు రాష్ట్రం, కడలూరు జిల్లా నైవేలి, టిటిడి కళ్యాణ మండపం మేనేజర్ గా దిలీప్ ఉద్యోగం చేస్తున్నాడు. దిలీప్ కు పెళ్లి కుదిరిందని విషయం తెలుసుకొని చిన్ని అతడిని నిలదీసింది. ఇరువురు గొడవ పడడంతో పుష్పకు తలకు గాయాలు అయ్యాయి. కొర్లకుంటకు చేరుకున్న పుష్పాకు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స జరిపించారు. గాయం నయం కాకపోవడంతో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందింది. విషయం తెలుసుకున్న పుష్ప తమ్ముడు మహేష్ తిరుపతికి చేరుకుని తిరుపతి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసాడు.

# కొనసాగుతున్న ఎన్నికల కసరత్తు

### అక్టోబరు 4న తుది జాబితా

**హైదరాబాద్, ఆగస్టు 30**

తెలంగాణలో ఎన్నికల కసరత్తు మొదలైంది. మరో మూడు నెలల్లో ఎన్నికలు జరగబోతుండటంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లకు రెడీ అయ్యింది. శాసనసభ ఎన్నికల కోసం అధికారులు కసరత్తు వేగవంతం చేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్, అన్ని జిల్లాల ఎస్పీలు, సీపీలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి డీజీపీతో ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. పోలింగ్ నిర్వహణ, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ ఏడాది ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా.. ఎవరికీ ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వికాస్?రాజ్ తెలిపారు. అధికార యంత్రాంగాన్ని అన్ని విధాలా సన్నద్ధం చేస్తున్నట్లు చెప్పారాయన. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో శిక్షణ పూర్తయిందని.. జిల్లాల్లోనూ సిబ్బందికి ట్రైనింగ్ ఇస్తున్నామని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు కూడా జరుగుతున్నట్టు తెలుస్తోంది. వచ్చే నెలలో ఎన్నికల నోటిఫికేషన్ కూడా వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఓటర్ల జాబితాపై దృష్టిపెట్టిన ఎన్నికల సంఘం... ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం చేసింది. దొంగఓట్ల తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో 10 లక్షల బోగస్ ఓటర్లను తొలగించినట్లు సీఈవో వికాజ్‌రాజ్ తెలిపారు. ఇందులో సగానికిపైగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉన్నట్టు చెప్పారు. ఓటర్ల జాబితాలో సవరణకు గతంలో ఎన్నడూ లేనంతగా ఈసారి 21 లక్షల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్. మార్పులు, చేర్పుల కోసం 9 లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. అభ్యర్థులు నామినేషన్ల దాఖలుకు పది రోజుల ముందువరకు ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు చేస్తామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించడంతో.. మార్పులు, చేర్పులు, అభ్యంతరాలపై సెప్టెంబరు 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని.. అక్టోబరు 4వ తేదీన తుది ఓటర్ల జాబితాప్రకటిస్తామన్నారు. ఒకే వ్యక్తికి రెండు.. అంతకు మించి ఓట్లు ఉండడం, డూప్లికేట్ ఎంట్రీలు వంటి బోగస్ ఓట్లు తొలగించినట్లు తెలిపారు. అలాగే ఫాం-8 ద్వారా అడ్రస్ మార్చుకున్నప్పుడు పాత అడ్రెస్‌లో ఉన్న పేర్లను తొలగిస్తామన్నారు. అలాగే, ఓటరు నమోదు చేసిన చిరునామాలో నివసించనట్లు తెలిస్తే ఓటు డిలీట్ అవుతుందని చెప్పారు. డూప్లికేట్ ఓట్ల తొలగింపుపై విధివిధానాలు పాటించాలన్నారు సీఈవో వికాస్‌రాజ్. ఓటర్ల దగ్గర నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేలా ప్రయత్నించాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం బాగా తగ్గిందని.. ఈసారి అలా జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఓటింగ్ పెరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తొలిసారి ఓట్లు నమోదు చేసుకునే వారి సంఖ్య ఈసారి భారీగా నమోదైందని చెప్పారు. ఓటర్ల సంఖ్య పెరగడంతో పోలింగ్ కేంద్రాలు కూడా భారీగా పెరుగుతున్నాయన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 15 వందల మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చూస్తున్నామని చెప్పారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే పరిస్థితి రాకుండా... కసరత్తు చేస్తున్నామన్నారు.ఓటర్లు చెక్ చేసుకొనే అవకాశంతెలంగాణలో మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్, లోక్‌సభ ఎన్నికలకు కూడా కొన్ని నెలల సమయమే ఉంది. దీంతో ఓటర్ల జాబితా తుది మెరుగులు దిద్దుకుంటోంది.

## చేతివృత్తులకి వరం పీఎం విశ్వకర్మ కౌశల్ యోజన ఫథకం

### బిజెపి జాతీయ ఓబీసీ సోషల్ మీడియా ఇన్ఛార్జి పెరికే సురేష్

**విశాఖపట్నం ఆగస్టు 30**

స్వతంత్రం వచ్చిన తరువాత భారతదేశంలో 80 కులాలకు సంబంధించినటువంటి చేతివృత్తుల్లో ఉన్న వివిధ కళాకారుల జీవితాల్లో మార్పుల కోసం అభివృద్ధి కోసం మారిన టెక్నాలజీని అందిపుచ్చుకోవడం కోసం మార్కెటింగ్ కోసం ఏ ప్రభుత్వము చేయనటువంటి గొప్ప ప్రణాళిక సామాన్యుల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసారని బిజెపి జాతీయ ఓబీసీ సోషల్ మీడియా ఇన్చార్జి పెరికే సురేష్ మన్నారు.విశ్వకర్మ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 17 వ తారీకు నుంచి దేశంలో 30 లక్షల కుటుంబాలకి అందించడానికి ఈ ఫతకం సిద్ధంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం 13వేల కోట్ల రూపాయలతో స్వతంత్ర దినోత్సవం రోజున ఎర్రకోట లోను ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పీఎం విశ్వకర్మ కౌసల్య యోజన పథకాన్ని మంత్రివర్గ ఆమోదం తరువాత విధివిధానాలతో ప్రారంభించడం అభినందనీయమని అన్నారు.దీనిని అన్ని వర్గాలకు అందే విధంగా పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు కృషి చేయాలని పెరికే సురేష్ అన్నారు.ఈరోజు విశాఖపట్నం విచ్చేసిన ఆయనకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జ్ కర్రీ వేణుమాధవ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అచ్చి చిన్నబాబు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేతివృత్తులు వారి కోసం పీఎం విశ్వకర్మ కౌశల్య యోజన రాష్ట్ర ప్రభుత్వాలు మరింత ముందడుగు వేసి చేతివృత్తుల వారికి ఆధునికరణ పరికరాల్లో శిక్షణ ఇచ్చి వాటిని అందించే విధంగా చేతివృత్తులకు అభివృద్ధికి బాటలు వేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.

# టీ కాంగ్రెస్ లో బీసీ నినాదం

**హైదరాబాద్, ఆగస్టు 30**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం బీసి నినాదం హాట్ టాపిక్ గా మారింది.. జనాభాలో అత్యధిక సామాజిక వర్గం ఉన్న బీసీలకు ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలన్న డిమాండ్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఎప్పుడూ కాంట్రవర్సీ కామెంట్స్ చేసే కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. తాజాగా మరోసారి ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. మరి ఈ కామెంట్స్ వెనుక ఉన్న కథేంటి? అనేదే ఇప్పుడు పొలిటికల్‌గా ఇంట్రస్ట్ క్రియేట్ చేస్తోంది. మరి ఈ వ్యవహారంపై ఓ లుక్కేసుకుందాం..రాష్ట్ర రాజకీయాలు ప్రభావితం చేస్తూ కీ రోల్ పోషించే నేతలంతా ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వారే. సీనియర్ కాంగ్రెస్ నేతలు కుందూరు జానా రెడ్డి, నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు ఉమ్మడి నల్గొండ జిల్లాలో రెండు మూడు నియోజకవర్గాలు ప్రభావితం చేస్తారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడం కోసం ఇప్పటికే పలువురు ఆశావాహులు దరఖాస్తు చేసుకున్నారు. ఇంకా దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీసీల కోసం తాను పోటీ చేయబోయే నల్గొండ సీటును త్యాగం చేస్తానని హాట్ కామెంట్స్ చేశారు. అయితే కోమటి రెడ్డి వ్యాఖ్యల వెనుక పెద్ద ట్విస్ట్ ఉందట.. తాను అలా మాట్లాడటం వెనుక మిగిలిన నాయకులకు చెక్ పెట్టేలా ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.ఈసారి జానా రెడ్డి ఎన్నికలకు దూరంగా ఉండి తన ఇద్దరు కొడుకులను మిర్యాలగూడ, నాగార్జున సాగర్ నుండి బరిలోకి దింపాలని వ్యూహంతో ఉన్నారు. ఇక ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి పద్మావతి కోదాడ, హుజూర్ నగర్ ల నుండి పోటీ చేస్తామని ఉత్తమ్ పలు సార్లు ప్రకటించారు. ఇక కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన సోదరుడు రాజ్ గోపాల్ రెడ్డికి గతంలో కాంగ్రెస్ లో ఉన్నపుడు ఇద్దరికి ఎమ్మెల్యే, ఎంపీలుగా అవకాశం వచ్చింది. రాజ్ గోపాల్ రెడ్డి ప్రస్తుతం బీజేపీలో ఉన్నారు. అయితే నల్గొండ, నకిరేకల్, ఆలేరు, భువనగిరిలలో తాను సూచించిన వారికే అవకాశం దక్కనుంది.ఇటీవల భువనగిరిలో బీసీ నాయకులను ప్రోత్సహించడంతో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరారు. ఇప్పటికే కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఇద్దరూ ఎంపీలుగా ఉన్నారు. వారి పదవులకు రాజీనామా చేసి మళ్ళీ ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నారు. అయితే కోమటిరెడ్డి బీసీలకు టికెట్ త్యాగం చేస్తానని చెప్పడం వెనుక అటు జానా రెడ్డి, ఇటు ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు చెక్ పడనుందట. వారిద్దరిలో ఒకరికే టికెట్ వస్తుందని ప్రచారం జరుగుతోంది. కొంతకాలంగా పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో సఖ్యతగా ఉంటున్న కోమటిరెడ్డి.. బీసీ నినాదం వ్యూహాత్మంగానే ఎత్తుకున్నారని పార్టీలో టాక్.ఉదయ్ పూర్ డిక్లరేషన్ ప్రకారం ఒక కుటుంబంలో ఒక్కరికే తప్ప ఇద్దరికి అవకాశం ఉండదనే నిబంధన ఉంది. అయితే ఎప్పటి నుండో పార్టీలో ఉన్న వారికి అది వర్తించదని ఉత్తమ్ చెప్పారు. ఈ విషయమై ఇప్పటికే ఉత్తమ్, రేవంత్ ల మధ్య రగడ జరుగుతోంది. నల్లగొండ అసెంబ్లీ స్థానానికి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు మరో ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో మాజీ జెడ్పిటిసి తండు సైదులు, నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మి దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి బిసి నినాదం నల్లగొండ కాంగ్రెస్ లో హాట్ హాట్ గా మారింది. కానీ కోమటిరెడ్డి తన సీటును వదులుకుంటే మిగిలిన వారు కూడా వదులు కోవాల్సిన పరిస్థితి ఉంటుంది.మొత్తానికి కోమటిరెడ్డి బీసీలకి టికెట్ త్యాగం చేస్తానని చెప్పడంతో బీసీ నేతలంతా కోమటిరెడ్డిపై అభిమానం చూపిస్తున్నారు. అయితే సొంత పార్టీ నేతలు మాత్రం ఆయన పై గుర్రుగా ఉన్నారట. వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఏం నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సి ఉంది.

## రాజకీయ పునరావాస కేంద్రంగా టీటీడీ బోర్డు

**విశాఖపట్నం**

టీటీడీ ట్రస్టు బోర్డుని రాజకీయ పునరావా స కేంద్రంగా మార్చారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణు కుమార్ రాజు పేర్కొన్నారు. హిందూ మతం మీద విశ్వాసం లేని వారికి చోటు కల్పించారని వైసీపీ ప్రభు త్వంపై విమర్శలు గుప్పించారు. సీఎం జగన్మో హన్ రెడ్డి ఒక ట్రస్టు ఒకటి పెట్టుకొని...అందులో మీకు నచ్చి న వారిని నియ మించు కోవాలన్నారు. వైసీపీ నేతలకు దోపిడీ జన్మ హక్కుగా మారిందన్నారు.బస్ బేకి టెండ ర్లు ఎప్పుడు పిలిచారో జీవీఎంసీ కమిషనర్ చెప్పాల న్నారు. కమిషన్లు కక్కుర్తి పడి ఇటువంటివి నిర్మించా రన్నారు. జగన్ మెప్పు కోసం. త్వరగా కట్టాలనే ఉద్దే శ్యంతో నాణ్యత లేని బస్ బేలు కట్టారని విష్ణు కుమార్ రాజు విమర్శించారు.విశాఖలో వైసీపీ నేతలు భారీగా దొంగ ఓట్లు నమోదు చేశారన్నారు.విశాఖ ఉత్తర నియోజ కవర్గంలో... విజయనగరం జిల్లా వారీగా ఓట్లు భారీగా నమోదు చేశార న్నారు.విశాఖ ఉత్తర నియోజక వర్గంలో2 72 పోలింగ్ బూత్ లో 66 పోలింగ్ బూత్ లో సర్వే చేశామన్నారు. 66 పోలింగ్ బూత్లలో 15 వేల 516 ఓట్లు దొంగ ఓట్లు ఉన్నాయన్నారు. ఈ నియోజక వర్గంలో 60 వేల నుంచి 70 వేల దొంగ ఓట్లు ఉన్నాయని విష్ణు కుమార్ రాజు విమర్శించారు.

## జగనన్నే మా రక్షణ ప్రోగ్రాం లో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి

**విశాఖపట్నం**

విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో 39వార్డ్ క్వీన్ మేరీ గర్ల్స్ హై స్కూల్ నందు రాఖీ పండుగ సందర్భంగా రాష్ట్రానికి రక్షణ జగనన్నే అని రాఖీ షేప్ లో మానవహారం చేసిన విద్యార్థి నులు.ఈ సందర్భంగా పిల్లలు జగనన్నే మా రక్ష అని నినాదం తో ఆనందం తో కేరింతలు చేశారు. రాష్ట్రముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి చిత్రపటా నికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి ఒ సంక్షేమం రెండూ రెండు కళ్లుగా భావించి సువర్ణ పరిపాలన× అందిస్తున్న సీఎం జగన్ కి విశాఖ దక్షిణ నియోజకవర్గం మహిళలు తరుపున రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మనరాష్ట్రం ఏర్పడి చాలా సంవత్సరాల గడుస్తున్నా కేవలం విద్య కొరకే 70వేల కోట్ల రూపాయలు వెచ్చించిన ఘనత మన సీఎం జగన్ దక్కుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్స్ కొరకు సిఫార్సు లేఖలు ఇవ్వడం ఇదే ప్రధమం

# ఆగస్టు 31న ఎస్వీఐటీ కాలేజీ సికింద్రాబాద్ లో తురమ్ ఖాన్ లు గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్. ముఖ్యఅతిథిగా సోనూ సూద్



తెలుగు ఇండస్ట్రీలో తెలంగాణ నేపథ్యంలో వస్తున్న మరో పల్లె కథ చిత్రం "తురుమ్ ఖాన్ లు".

స్టార్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ పై ఎండీ. ఆసిఫ్ జానీ నిర్మాతగా, శివకళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం అన్ని పనులు ముగించుకుని విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా తురమ్ ఖాన్ చిత్రానికి సంబంధించి ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఆగస్టు 31 న ఎస్వీఐటీ కాలేజ్ సికింద్రాబాద్ లో ఘనంగా జరగనుంది. అత్యంత వైభవంగా జరుగుతున్న ఈవెంట్ కు రీల్ అండ్ రియల్ హీరో బాలీవుడ్ స్టార్ సోనూ సూద్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. వేడుకకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి వెండితెర హీరో సోనూ సూద్ చీఫ్ గెస్ట్ గా వస్తుండడంతో సర్వత్ర రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తి నెలకొంది. భారీ మొత్తంలో ఈ వేడుకకు అభిమానులు హాజరవుతున్నారు. తురుమ్ ఖాన్ చిత్రం నుంచి సింగర్ మంగ్లీ పాడిన రంగు రంగుల చిలక పాట ఇప్పటికే విడుదలై సోషల్ మీడియాలో దుమ్మురేపుతోంది. పల్లెటూరు రివెంజ్ కామెడీ జానర్ లో మొదటి సారి మహబూబ్ నగర్ స్లాంగ్ లో తెరకెక్కెక్కించిన ఈ చిత్రం అన్ని పనులను ముగించుకొని ప్రపంచవ్యాప్తంగా అవడానికి సిద్ధంగా ఉంది. దాదాపు దశాబ్ద కాలంగా ఎన్నో సినిమాలకి అసిస్టెంట్ డైరెక్టర్ గా, డైలాగ్ రైటర్ గా పనిచేసిన ఎన్ శివ కళ్యాణ్ తురుమ్ ఖాన్ లు సినిమాకు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సినిమాపై ఉన్న ప్యాషన్ తో ఖర్చుకు ఎక్కడా వెనకాడకుండా నిర్మాత అసిఫ్ జానీ ఈ చిత్రాన్ని నిర్మించినట్లు తెలుస్తోంది. ఆగస్టు 31న ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా సినిమా విడుదల తేదీని ఖరారు చేస్తారని తెలుగు సినిమా ప్రేక్షకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

బలమైన కథ, సహజమైన పాత్రలు ఉన్న తురుమ్ ఖాన్ చిత్రాన్ని ఎక్కడా కాంప్రమైజ్ అవకుండా క్వాలిటీగా రూపొందించామని సినిమా చాలా బాగా వచ్చిందని చిత్ర యూనిట్ తెలిపారు. మంచి సినిమాలను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని, చిన్న సినిమాగా తెరకెక్కినా విడుదల తర్వాత ప్రేక్షకులే దీన్ని పెద్ద సినిమా చేస్తారన్న నమ్మకంతోనే ఆగస్టు 31న ఎస్ వి ఐ టి కాలేజ్ సికింద్రాబాద్ లో జరుగనున్న ప్రీ రిలీజ్ ఈవెంట్ కు సోషల్ హీరో సోనూ సూద్ ను ఆహ్వానించామని మేకర్స్ తెలిపారు.

నటీనటులు: నిమ్మల శ్రీరామ్, దేవరాజ్ పాలమూర్, అవినాష్ చౌదరి, ఐశర్య ఉల్లింగాల, పులి సీత, విజయ, శ్రీయాంక తదితరులు

# శ్రీకాంత్ చేతుల మీదుగా 'అంతిమ తీర్పు' ట్రైలర్ విడుదల



కబాలి ఫేం సాయి ధన్సిక, విమలారామన్, గణేష్ వెంకట్రామన్ ముఖ్య పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం 'అంతిమ తీర్పు'. శ్రీసిద్ధి వినాయక మూవీ మేకర్స్ పతాకంపై డి.రాజేశ్వరరావు నిర్మిస్తున్నారు. ఎ.అభిరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. షూటింగ్ తదితర కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో విడుదలకు సిద్ధం కానుంది. 'అంతిమ తీర్పు' సినిమా ట్రైలర్‌ను హీరో శ్రీకాంత్ తన నివాసంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సినిమా సక్సెస్ కావాలని ఆకాంక్షించారు. నిర్మాత డి.రాజేశ్వరరావు మాట్లాడుతూ "వినూత్న కథాంశంతో రూపొందిన చిత్రమిది. ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలు ఈ చిత్రంలో ఉన్నాయి. సాయిధన్సిక నటన సినిమాకు హైలైట్‌గా నిలుస్తుంది. అడగ్గానే మంచి మనసుతో మా సినిమా ట్రైలర్ విడుదల చేసిన శ్రీకాంత్‌గారికి కృతజ్ఞతలు. నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తిచేసి త్వరలో చిత్రాన్ని విడుదల చేస్తాం" అని అన్నారు. నటుడు దీపు, బండి రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ట్రైలర్ విడుదల చేసిన శ్రీకాంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సినిమాను ఆదరించాలని కోరారు.

నటీనటులు:సాయి ధన్సిక, విమలారామన్, గణేష్ వెంకట్రామన్, సత్యప్రకాశ్, అమిత్ తివారీ, దీపు, నాగమహేశ్ తదితరులు.

# 'భగవంత్ కేసరి' ఫస్ట్ సింగిల్- గణేష్ సాంగ్ ప్రోమో విడుదల



ప్రీ-గణేష్ చతుర్థి వేడుకలు ప్రారంభమయ్యాయి, 'భగవంత్ కేసరి' మేకర్స్ గణేష్ సాంగ్ పాట ప్రోమోను విడుదల చేశారు. మాస్ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, శ్రీలీల.. బాబాయ్, అమ్మాయిగా కనిపించారు. అనిల్ రావిపూడి ప్రతి సినిమాలో ఒక యూనిక్ పాయింట్ ఉంటుంది. భగవంత్ కేసరిలో బాలకృష్ణ, శ్రీలీల బాబాయ్, అమ్మాయిగా కనిపించనున్నారు. వీరిద్దరి అనుబంధం గణేష్ సాంగ్ ప్రోమో ద్వారా రివిల్ అయ్యింది. బాలకృష్ణ, శ్రీలీల.. వారి మధ్య అందమైన కెమిస్ట్రీని చూడటం కన్నుల పండగలా వుంది. ఎస్ థమన్ ఈ చిత్రానికి సంగీతం అందించారు, మాస్, తీన్మార్ నంబర్‌తో మ్యూజిక్ ప్రమోషన్‌లు ప్రారంభమయ్యాయి. ఈ పాట సెప్టెంబర్ 1న విడుదల కానుంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్నారు. జాతీయ అవార్డు-విజేత అర్జున్ రాంపాల్ ఈ చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. ఈ చిత్రానికి సి రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందించగా, ఎస్ తమన్ సంగీతం అందిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్, రాజీవ్ ప్రొడక్షన్ డిజైనర్. యాక్షన్ పార్ట్‌కి వి వెంకట్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 19న భగవంత్ కేసరి విడుదల కానుంది.

నటీనటులు: నందమూరి బాలకృష్ణ, అర్జున్ రాంపాల్, కాజల్ అగర్వాల్, శ్రీలీల

# 'స్కంద' నుంచి సెలబ్రేషన్ సాంగ్ డుమ్మరే డుమ్మా విడుదల



బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్కంద'-ది ఎటాకర్ విడుదలకు ముందే మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా మారుతోంది. మొదటి పాట ఎనర్జిటిక్ డ్యాన్స్ నంబర్ అయితే, రెండవ పాట మాస్ ఫోక్ నంబర్. ఈ రోజు, మేకర్స్ చిత్రంలోని మూడవ సింగిల్- డుమ్మరే డుమ్మా సాంగ్ ని విడుదల చేశారు. ఎస్ తమన్ డిఫరెంట్ సిట్యువేషన్స్ కి డిఫరెంట్ ట్రాక్‌లను స్కోర్ చేశారు. ఇప్పుడు సెలబ్రేషన్స్ వైబ్‌లతో డుమ్మరే డుమ్మా పాటని నింపారు. ఇది పల్లె అందాన్ని,కుటుంబ సభ్యుల మధ్య గొప్ప బంధాన్ని చూపిస్తోంది. ప్రతి భావోద్వేగాన్ని, ప్రతి సందర్భాన్ని జరుపుకోవడం యొక్క ప్రాముఖ్యతను ప్రజెంట్ చేస్తోంది. ఎస్ఎస్ థమన్ అందించిన ట్యూన్ లానే విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. కళ్యాణ చక్రవర్తి త్రిపురనేని సాహిత్యం అందించగా, అర్మాన్ మాలిక్ , అయ్యన్ ప్రణతి ఆహ్లాదకరంగా పాడారు. ఈ పాటలో రామ్, సాయి మంజ్రేకర్ తో పాటు శ్రీకాంత్, గౌతమి , ఇతర కుటుంబ సభ్యులు కూడా సందడి చేశారు.

శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి అత్యంత భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంతోష్ డిటాకే కెమెరామెన్ గా పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్ సౌత్, పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్ .తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా 'స్కంద' విడుదల కానుంది.

తారాగణం: రామ్ పోతినేని, శ్రీలీల, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, గౌతమి, ప్రిన్స్, తదితరులు

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950